

పంట అవశేషాలను
కాల్చొద్దు: మంత్రి తుమ్మల

Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో
నూతనంగా ప్రారంభించిన
యువతరం తెలుగు దినపత్రిక లో
పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు,
నియోజకవర్గ ప్రతినిధులు,
మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం    సంపుటి : 03    సంచిక : 299    పేజిలు : 08,    వెల రూ. 4 రూ/    బుధవారం 27- 05 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,

## ఇంటర్నెట్ పునరుద్ధరణ : ఇరాన్ అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ

- అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఇరాన్‌లో గత కొన్ని నెలలుగా ఇంటర్నెట్ నిలిచిపోయింది.
- తాజాగా ఇంటర్నెట్ కనెక్టివిటీపై విధించిన ఆంక్షలను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక సైబర్‌స్పేస్ టాస్క్‌ఫోర్స్ తీసుకున్న నిర్ణయం మేరకు, రాబోయే రోజుల్లో ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించే ప్రణాళికలను ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది.



అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఇరాన్‌లో గత కొన్ని నెలలుగా ఇంటర్నెట్ నిలిచిపోయింది. తాజాగా ఇంటర్నెట్ కనెక్టివిటీపై విధించిన మిగతా 2లో

## ఎక్కువ దేశాలు ఈ ఒప్పందంలో భాగం కావాలి

- అమెరికా-ఇరాన్ చర్చల వేళ ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- 'యుద్ధం ఎవరూ కోరుకోవడం లేదు..కానీ ఈ ఒప్పందం కుదరకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది'అని ఆయన హెచ్చరించారు.



వాషింగ్టన్: దోహాలో అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందంపై చర్చలు జరుగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.'యుద్ధం ఎవరూ కోరుకోవడం లేదు..కానీ ఈ ఒప్పందం మిగతా 2లో

### వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దివంగత నేతలను

## వివాదాల్లోకి లాగుతున్నారు

వైఎస్‌పై దుష్ప్రచారమా..టీడీపీపై షర్మిల ఫైర్

ఈలోకంలో లేని నాన్న వైఎస్ఆర్ తాత రాజారెడ్డిలపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారం వారి రాజకీయ అక్కసును బయటపెట్టిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.




ఈలోకంలో లేని నాన్న వైఎస్ఆర్ తాత రాజారెడ్డిలపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారం వారి రాజకీయ అక్కసును బయటపెట్టిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.సంజాయిషీ ఇచ్చుకోలేని స్థితిలో ఉన్న మరణించిన వ్యక్తులపై తప్పుడు ప్రచారం చేయడం నీచ రాజకీయాలకు పరాకాష్ట అని ధ్వజమెత్తుతూ సోషల్ మీడియా వేదికగా నిప్పులు చెరిగారు.నిజంగా వారు అంత దుర్మార్గులే అయితే ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు విచారణ జరిపించలేదని ఎందుకు శిక్షించలేదని ఆమె ప్రశ్నించారు. ఆనాడు మీకు చేతకాలేదా అని నిలదీశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా చెప్పుకోదగ్గ విజయాలు సాధించలేకనే ఈ రకమైన మిగతా 2లో

- ★సిటిజన్ సర్వీసెస్‌లో నో డిలే.. 'బిజినెస్ రూల్స్' మార్చడానికి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- ★లేపాక్షి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపునకు చర్యలు.. 10 శాతానికిపైగా..
- ★ఏపీ నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.
- ★స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి సంబంధించిన ఆరు కీలక మిషన్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.
- ★ఈ సమావేశానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు.
- ★వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల పనితీరు, భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు చర్చించారు.
- ★ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సేవల్లో ప్రజలకు ఇకపై ఎటువంటి అంతరాయం ఏర్పడవద్దని, అవసరమైన 'బిజినెస్ రూల్స్' వెంటనే మార్చాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలపై

## సీఎం చంద్రబాబు సమీక్ష..

**వ్యవసాయ అనుబంధ రంగాలపై కీలక చర్చ**

**వ్యాజ్యంలో సాంకేతిక లోపాలు సరిదిద్దాం**

**ఎల్‌నినో ప్రభావం, సాగునీరు, విత్తనాలపై సీఎం చంద్రబాబు ఆరా..**



లేపాక్షి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు జీతాలు పెంచాలని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్రి సవిత ఓ ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను "స్వర్ణాంధ్ర 2047" లక్ష్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వా కల్చర్, పశు సంవర్ధక శాఖలతో పాటు మార్కెటింగ్ తదితర ప్రాథమిక రంగాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న ఆరు మిషన్ల పురోగతిపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో మిగతా 2లో

### లక్షలాది మహిళలకు వేల కోట్ల ఆర్థిక మద్దతు..



- దీన్ దయాళ్ అంత్యోదయ యోజన" ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు రుణాలు..
- కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై మాధవ్ హర్షం
- ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం మిగతా 2లో

### ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**ఏపీ ఎడ్‌సెట్-2026 ఫలితాలు విడుదల**

- ఫలితాలను ప్రకటించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- ఈ ఏడాది 99.30 శాతం ఉత్తీర్ణత నమోదు
- పరీక్షకు హాజరైన 19,880 మందిలో 19,741 మంది అర్హత
- అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్‌లోనూ ఫలితాలు అందుబాటులో



ఆంధ్రప్రదేశ్‌లో బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఎడ్‌సెట్)-2026 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది ఎడ్‌సెట్‌లో రికార్డు స్థాయిలో 99.30 శాతం మిగతా 2లో

### కత్తి, గొడ్డలి అంటూ అంతరించిపోయిన

## ఫ్యాక్షన్‌కి చంద్రబాబు జీవం పోస్తున్నాడు


**ప్రజలను భయపెట్టి అసమర్థతను కప్పిపుచ్చుకునే యత్నం**

- రెండేళ్ల చంద్రబాబు పాలన ఎన్నికల హామీలకు పూర్తి భిన్నం
- సీఎం కార్యాలయం అవినీతిమయంగా మారిపోయింది
- ప్రతి పనికీ రేటు కట్టి మరీ ఎమ్మెల్యేలు వసూలు చేస్తున్నారు
- వారి దోపిడీని అదుపు చేసే ధైర్యం చంద్రబాబుకి కూడా లేదు



పాలనా వైఫల్యాలను, అసమర్థత నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారినే భయాందోళనలకు గురిచేసే చర్యలకు చంద్రబాబు తెరదీశాడని, అందులో భాగంగానే కత్తి, గొడ్డలి అంటూ అంతరించిపోయిన ఫ్యాక్షన్‌కి చంద్రబాబు జీవం పోస్తున్నాడని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

### మోడీ ఇన్‌ఫ్లేషన్ మ్యాన్.. పెట్రోల్ ధరల పెంపుపై రాహుల్ గాంధీ ఫైర్



- దేశవ్యాప్తంగా మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ టాల్ లీడర్ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు.
- ప్రధాని మోడీ ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ అని ఆయన మరోసాతి తన ప్రతాపం చూపించారంటూ మండిపడ్డారు. మిగతా 2లో

## సూట్‌కేసు కొట్టు.. ఉద్యోగం పట్టు'



- ఇదీ డీఎస్సీ--2025 నిర్వహణ తీరు
- 'మెగా డీఎస్సీ' పేరుతో కూటమి ప్రభుత్వం దగా
- డీ అంటే దగా.. ఎస్ అంటే సూట్‌కేస్.. సీ అంటే కలెక్షన్‌గా 'డీఎస్సీ'
- పేపర్ లీక్. డేటా డిలీట్. అంతా స్కామ్

'సూట్‌కేసు కొట్టు.. ఉద్యోగం పట్టు' అన్నట్లుగా రాష్ట్రంలో మెగా డీఎస్సీ పేరుతో భారీ దందా నడిచిందని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. జగనన్న ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, ప్రజాధనాన్ని వృథా చేస్తూ ప్రచార ఆర్భాటాలతో తీసుకొచ్చిన మెగా డీఎస్సీ చివరకు 'దగా డీఎస్సీ'గా మారిందని ఆయన ఆరోపించారు. పేపర్ లీకులు, డేటా డిలీట్లు, మిగతా 2లో

- ఫ్యాక్టరీలపై కఠినమైన చర్యలు ఉంటాయి
- పరిశ్రమల వ్యర్థాలతో నదులు మురికి కూపాలుగా మారుతున్నాయని ఆవేదన
- గోదావరి, కృష్ణమ్మ వెలవెల అని పాడుకోవాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన
- పవిత్ర గోదావరి నదిలో పెరుగుతున్న కాలుష్యంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- తూర్పుగోదావరి జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా మంగళవారం గోదావరిలో కాలుష్యానికి గురవుతున్న ప్రాంతాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
- వెంకటనగరం సమీపంలో ఆంధ్రా పేపర్ మిల్స్ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు గోదావరిలో కలుస్తున్న ప్రాంతాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్.. పరిస్థితిని స్వయంగా పరిశీలించి అధికారులను ప్రశ్నించారు.
- పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు నేరుగా గోదావరిలో కలవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. వెంటనే కలుషిత నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు.

### మా తెలుగు తల్లి గేయంలో లిరిక్స్

## మార్చాల్సిన దుస్థితి వచ్చింది


**భవిష్యత్తులో గోదావరి, కృష్ణమ్మ 'వెలవెల'**

**గోదావరి నది కాలుష్య పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన పవన్**



పవిత్ర గోదావరి నదిలో పెరుగుతున్న కాలుష్యంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా మంగళవారం గోదావరిలో కాలుష్యానికి గురవుతున్న ప్రాంతాలను మిగతా 2లో

## వైఎస్ అవినాష్ రెడ్డికి బీటెక్ రవి చురకలు



- తనను కొనడం వైఎస్ అవినాష్ రెడ్డి వల్ల కాదు కదా.. ఆయన సోదరుడు వైఎస్ జగన్ వల్ల కూడా కాదని పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి ఫైర్ అయ్యారు.
- డబ్బు మీద వ్యామోహం, డబ్బు మీద కక్కుర్తి కానీ తనకు లేదని.. అది మీకు మాత్రమే ఉందంటూ వైఎస్ అవినాశ్ రెడ్డి సోదరులకు ఆయన చురకలంటించారు.

తనను కొనడం వైఎస్ అవినాష్ రెడ్డి వల్ల కాదు కదా.. ఆయన సోదరుడు వైఎస్ జగన్ వల్ల కూడా కాదని పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి ఫైర్ అయ్యారు. డబ్బు మీద వ్యామోహం, డబ్బు మీద కక్కుర్తి కానీ తనకు లేదని.. అది మీకు మాత్రమే ఉందంటూ మిగతా 2లో

## ఇంటర్నెట్ పునరుద్ధరణ : ఇరాన్ అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ

ఆంక్షలను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక సైబర్‌స్పేస్ టాస్క్‌ఫోర్స్ తీసుకున్న నిర్ణయం మేరకు, రాబోయే రోజుల్లో ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించే ప్రణాళికలను ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది.అయితే అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇప్పటికే ఇంటర్నెట్ సదుపాయాన్ని పునఃప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఫాతిమా మొహజెరానీ మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు.కాగా, రాబోయే రోజుల్లో ప్రజల న్యాయమైన హక్కు అయిన ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించగలమని ఆశిస్తున్నాము అని అధ్యక్షుడు డిఫెన్స్ మ్యూజియం గార్డెన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. దాదాపు 87 రోజులకి పైగా అక్కడ ఇంటర్నెట్ నిలిచిపోయింది.ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు మూడు నెలలు (87 రోజులు) పాటు కొనసాగిన తీవ్రమైన ఇంటర్నెట్ బ్లాకౌట్ (సేవల నిలిపివేత)ను రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అంతర్జాతీయ ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించాలని ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.గత ఐదు నెలలుగా ఇరాన్ తీవ్ర అంతర్గత సంక్షోభాన్ని చవిచూస్తోంది. ఫిబ్రవరి 28 న అమెరికా దాడుల ప్రారంభకానికి ముందు సైతం ఆ దేశంలో తీవ్రంగా అంతర్గత సంక్షోభం తలెత్తింది. ఖమేనీ పాలనకు నిరసనగా ఆ దేశ యువత పెద్దఎత్తున రోడ్లెక్కారు. దీంతో ఆ దేశంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తూ జనవరి 8న ఇరాన్ తొలిసారిగా ఆదేశాలు జారీ చేసింది. మధ్యలో కొద్దిగా వెసులుబాటు ఇ?చ్చినప్పటికీ దాదాపుగా నాలుగు నెలల అనంతరం తొలిసారిగా ఆ సేవలనను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది.ఇరాన్ సైబర్ స్పేస్ స్టీరింగ్ అండ్ ఆర్గనైజింగ్ హెడ్‌క్వార్టర్స్ ఉన్నత స్థాయి సమావేశంలో అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్నెట్ పునరుద్ధరణకు అనుకూలంగా 9 ఓట్లు, వ్యతిరేకంగా 3 ఓట్లు వచ్చాయి. అనంతరం ఈ వివరాలను ఇరాన్ కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ అధికారులు మీడియాకు తెలియజేశారు.దేశంలో ఆర్థిక పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల కారణంగా జనవరి 8న తొలిసారిగా ఇంటర్నెట్ ఆంక్షలు విధించారు.

## ఎక్కువ దేశాలు ఈ ఒప్పందంలో భాగం కావాలి

కుదరకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది'అని ఆయన హెచ్చరించారు.2026 మే 22న దోహాలో అమెరికా-ఇరాన్ చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ చర్చలు మరింత ముందుకు సాగేందుకు ఇరాన్ స్పీకర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి అరాగ్చీ ఖతార్ చేరుకున్నారు. ఈ పరిణామాలతో ఇరుదేశాల మధ్య త్వరలో ఒప్పందం కుదురుతుందనే అంచనాలు నెలకొన్నాయి.ట్రంప్ గత సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్, యూఏఈ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్, ఖతార్ ఎమిర్ తమీమ్ బిన్ హమద్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ సయ్యద్ ఆసిమ్ మునీర్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసీ, జోర్డాన్ రాజు అబ్దుల్లా ××, బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో చర్చలు జరిపినట్లు తెలిపారు.ఈ చర్చల్లో ట్రంప్, అబ్రహాం ఒప్పందాలపై అన్ని దేశాలు ఒకేసారి సంతకం చేయాలని సూచించారు. ఇప్పటికే యూఏఈ, బహ్రెయిన్ సభ్యులుగా ఉన్నాయని, మిగతా దేశాలు కూడా సిద్ధంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకటి లేదా రెండు దేశాలు సంతకం చేయకపోయినా అది అంగీకారయోగ్యమే కానీ ఎక్కువ దేశాలు ఈ ఒప్పందంలో భాగం కావాలని ఆయన స్పష్టం చేశారు.

## లక్షలాది మహిళలకు వేల కోట్ల ఆర్థిక మద్దతు..

తీసుకుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ తెలిపారు.'దీన్ దయాళ్ అంత్యోదయ యోజన' పథకం కింద డ్వాక్రా మహిళలకు ఎలాంటి పూచీకత్తు లేకుండానే గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు అందించే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించడం పట్ల మాధవ్ హర్షం వ్యక్తం చేశారు.జూన్ దయాళ్ అంత్యోదయ యోజన ( డిఏవై) అనేది పట్టణ,గ్రామీణ పేదలకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలకు ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన పథకం అన్నారు. పేదరిక నిర్మూలన మరియు స్వావలంబనను బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గా మాధవ్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 90 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, వీరిలో కనీసం 10 లక్షల మంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందినా దాదాపు రూ.1 లక్ష కోట్లకు పైగా ఆర్థిక ప్రవాహం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోకి వచ్చే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు మరింత ఊతం లభిస్తుందని, మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందడుగు వేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. చిన్న వ్యాపారాలు, సూక్ష్మ పరిశ్రమలు, పాడి పరిశ్రమ, ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు వంటి రంగాల్లో మహిళలు మరింతగా ఎదగడానికి ఈ రుణాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, డ్వాక్రా మహిళల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మాధవ్ స్పష్టం చేశారు.

## మోడీ ఇన్‌ఫ్లేషన్ మ్యాన్..
## పెట్రోల్ ధరల పెంపుపై రాహుల్ గాంధీ ఫైర్

దేశవ్యాప్తంగా మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ టాల్ లీడర్ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీ ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ అని ఆయన మరోసాతి తన ప్రతాపం చూపించారంటూ మండిపడ్డారు. తమ జేబులను గుల్లచేస్తున్నారనే విషయం ప్రజలు గుర్తించకుండా ఉండేలా పెట్రోల్, డీజిల్ ధరలను ఒకేసారి కాకుండా విడతల వారీగా పెంచుతున్నారని ఆరోపించారు. దేశంపై ఆర్థిక తుఫాను రాబోతోందని నేను నెలలుగా హెచ్చరిస్తూనే ఉన్నానని కానీ మోడీ మాత్రం ఎప్పటిలాగే ఎన్నికలతో బిజీగా ఉన్నారన్నారు. ఇప్పుడు ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను రూ.8 మేర పెంచేశారని మండిపడ్డారు.ఈ ధరల పెరుగుదల ఇక్కడితో ఆగబోదని ఇది ఇంకా కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, మిగతా సమయంలో ప్రజల జేబులపై దాడి చేయడం ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోడీకి ఇదొక్కటే తెలుసని మండిపడ్డారు.అందరూ ఊహించినట్లే పెట్రోల్ ధరలు వరుస షాకులు ఇస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన చమురు సంస్థలు ఇవాళ మరోసారి దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేశాయి. లీటర్ పెట్రోల్ పై ఏకంగా రూ. 2.84, అటు డీజిల్ పై రూ. 2.86 చొప్పున ధరలను పెంచాయి. పెరిగిన ధరల నేపథ్యంలో విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ.117.19 కాగా డీజిల్ రేటు రూ.104.88కి చేరుకుంది.

## వైఎస్ అవినాష్ రెడ్డికి బీటెక్ రవి చురకలు

వైఎస్ అవినాశ్ రెడ్డి సోదరులకు ఆయన చురకలంటించారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి సోమవారం బీటెక్ రవిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై మంగళవారం కడపలో బీటెక్ రవి స్పందించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి తీర్మానానికి మద్దతు ఇవ్వకుంటే రూ.15 కోట్లు ఇస్తామని చెప్పింది మీరు కదా? అని కడప ఎంపీని ఆయన సూటిగా ప్రశ్నించారు.తాను గతంలో విజయ సాయిరెడ్డిని కలిసి ఉంటే గత ఆరు సంవత్సరాలుగా మీరు ఎందుకు మౌనంగా ఉన్నారంటూ వారిని ఈ సందర్భంగా బీటెక్ రవి నిలదీశారు. 2014లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ అవినాష్ రెడ్డి తనను ఉల్లిమెళ్లలోని తన తోట వద్దకు పిలిపించి కసునూరు ఎంపీటీసీ అంశంపై ఎందుకు చర్చించారన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య అంశంలో హైకోర్టులో సీబీఐ కేసును విత్‌డ్రా చేయడానికి తనతోపాటు ఆదినారాయణ రెడ్డికి బ్లాంక్ చెక్ ఆఫర్ చేయడం నిజం కాదా? .. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని క్యాంపుల్లోని అసంతృప్తుల వివరాలను తమకు చెప్పింది మీరు కాదా? అంటూ వైఎస్ అవినాష్ రెడ్డికి ఈ సందర్భంగా బీటెక్ రవి ప్రశ్నలు సంధించారు.రాజశేఖర రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత బీబీఎమ్‌కు వచ్చిన వర్క్‌ను రద్దు చేయించి.. తద్వారా రూ.15 కోట్ల కమీషన్ తీసుకుని ఇళ్లు కట్టుకున్నది మీరని బీటెక్ రవి కుండబద్దలు కొట్టారు.

## సూట్‌కేసు కొట్టు.. ఉద్యోగం పట్టు'

మెరిట్ లిస్టుల గోప్యత, స్పోర్ట్స్ కోటా అక్రమాలతో నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆక్షేపించారు.చంద్రబాబు, లోకేష్ ఈ రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేయాలనే ఉద్దేశంతోనే పాలన సాగిస్తున్నట్లు కనిపిస్తోంది. జగనన్న ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, విపరీతమైన ప్రచార ఆర్భాటాలతో 'మెగా డీఎస్సీ' అంటూ ముందుకు తీసుకొచ్చారు. కానీ చివరకు అది 'దగా డీఎస్సీ'గా మారింది. 'డీ' అంటే దగా.. 'ఎస్' అంటే సూట్‌కేస్..'సీ' అంటే కలెక్షన్‌గా మార్చి పచ్చ నేతలకు పండగ వాతావరణం సృష్టించారు. పేపర్ లీక్ చేయ్, డేటా డిలీట్ చేయ్, సూట్‌కేస్ కొట్టు.. ఉద్యోగం పట్టు అన్నట్టుగా వ్యవహరించారు.ఎవరైతే పేపర్ తయారు చేస్తాడో.. ఎవరైతే పేపర్‌ను అప్‌లోడ్ చేస్తాడో.. ఎవడైతే రాష్ట్రంలో ఫస్ట్ ర్యాంక్ సాధిస్తాడో.. ఆ ముగ్గురూ ఒకడే. చివరకు ఫలితాల్లో కృష్ణా జిల్లా టాపర్ కూడా అతనే. ఇది ఎంత పెద్ద స్కామో అర్థం చేసుకోవాలి. చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే నీరో చక్రవర్తి కథ గుర్తుకొస్తోంది. ప్రజలు ఇబ్బందులతో గగ్గోలు పెడుతుంటే ఆయన మాత్రం సూట్‌కేస్ మంత్రిని ముందుపెట్టి అన్నీ సూట్‌కేస్‌లతోనే చక్కబెడుతున్నారు. తన సుపుత్రుడు లోకేష్‌ను సకల శాఖల మంత్రిగా మార్చేశారు.

## పంట అవశేషాలను కాల్చొద్దు: మంత్రి తుమ్మల

రైతులు పంట అవశేషాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో యూరియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు.రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

# స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలపై సీఎం చంద్రబాబు సమీక్ష..

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా సమావేశానికి హాజరై తమ శాఖల పనితీరు, భవిష్యత్ కార్యాచరణపై సీఎంకు వివరించారు.రాష్ట్రంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయంపై పడే ప్రభావాన్ని సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాగునీటి అందుబాటు, ప్రాజెక్టుల పరిస్థితి, ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన నీటి నిర్వహణపై కూడా సమీక్షించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విత్తనాల పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరచడం, రైతులకు సరైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏపీ నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి సంబంధించిన ఆరు కీలక మిషన్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ ఛైర్మన్లు హాజరయ్యారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల పనితీరు, భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు చర్చించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నమోదవుతున్న వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, రైతులకు విత్తనాల పంపిణీ, పంటల ప్రణాళిక వంటి అంశాలపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, ఎగుమతుల అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని అధికారులు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సేవల్లో ప్రజలకు ఇకపై ఎటువంటి అంతరాయం ఏర్పడవద్దని, అవసరమైన 'బిజినెస్ రూల్స్' వెంటనే మార్చాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు ఉదయం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ , వివిధ ప్రభుత్వ శాఖల కార్యక్రమాల అమలు పై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించగా.. అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న నేటి రోజుల్లో కూడా పాత నిబంధనల పేరుతో ప్రజలకు సేవలందించడంలో జాప్యం చేయడం ఏమాత్రం తగదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభంగా, వేగంగా చేరేలా చూసేందుకు అవసరమైతే ప్రస్తుతం ఉన్న 'బిజినెస్ రూల్స్' (నిబంధనలు) సవరించడానికి తక్షణ కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. అధికారులు తమ రొటీన్ పద్ధతులకు స్వస్తి పలికి, వినూత్నంగా ఆలోచించి క్షేత్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే తొలగించి, వాటిని ఆన్‌లైన్‌లో సులభంగా డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలన్నారు. అలాగే, క్షేత్రస్థాయి నుంచి అందుతున్న సమాచారం ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగుల పనితీరును అంచనా వేస్తామని.. ఎక్కడైనా లోపాలు ఉంటే సదరు సిబ్బందికి అవసరమైన ఓరియంటేషన్ క్లాసులు (శిక్షణా తరగతులు) నిర్వహించి వారిని అప్‌గ్రేడ్ చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.లేపాక్షి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు జీతాలు పెంచాలని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్రి సవిత ఓ ప్రకటన విడుదల చేశారు. లేపాక్షి షో రూముల్లో అమ్మకాలు గణనీయంగా పెంచిన నేపథ్యంలో ఉద్యోగులకు బోనాంజా ప్రకటించారు. ప్రస్తుతమిస్తున్న మూల వేతనంపై 10 శాతానికి పైగా జీతాలు పెంచుతున్నట్లు మంత్రి సవిత తెలిపారు.2025-26లో రూ.60.75 కోట్లకు అమ్మకాలు పెరిగాయని మంత్రి సవిత వెల్లడించారు. అమ్మకాలు పెంచిన ఉద్యోగులకు మంత్రి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఈ ఏడాది లేపాక్షి షో రూముల్లో అమ్మకాలు రూ.80 కోట్లకు చేరాలని సూచించారు. హస్త కళాకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకొచ్చారు. జీతాలు పెంచినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, మంత్రి సవితకు లేపాక్షి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని సముద్ర తీరం అభివృద్ధికి సమగ్ర విజన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా కోస్తాంధ్ర తీరం మారేలా ఈ ప్రణాళిక ఉండాలన్నారు. సముద్ర తీరం అభివృద్ధికి సంబంధించి.. నిపుణులు, అధికారులతో సోమవారం తాడేపల్లి క్యాంప్ ఆఫ?సులో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఉన్న వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో అభివృద్ధి ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మత్స్యకారులకు కలిగే ప్రయోజనాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. 'ఆక్వా కల్చర్‌లో వాల్యూ అడిషన్ జరగాలి. మెరైన్ బయో డైవర్సిటీని కాపాడేలా చర్యలు చేపట్టాలి. సముద్ర తీర ప్రాంతాల్లో దొరికే రేర్ ఎర్త్ మినరల్స్‌పై దృష్టి పెట్టి, ఆ వనరుల్ని అందిపుచ్చుకోవాలి. తీర ప్రాంత రక్షణపైనా దృష్టి పెట్టాలి. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా తీరంలో మడ అడవులు, తాటి చెట్లు పెంచి మూడంచెల రక్షణ కవచం ఏర్పాటు చేయాలి. పర్యాటకం, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా సముద్ర తీరం తయారు కావాలి' అని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ ఈ-చలాన్ల కుంభకోణం కేసుకు సంబంధించి కొన్ని సాంకేతిక లోపాలు(డేటా ఎర్రర్స్) సరిదిద్దామని సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం నివేదించింది. ఈ క్రమంలో ప్రతివాదిగా ఉన్న డేటా ఇవాల్వ్ సంస్థకు కోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర పోలీసు శాఖకు ఈ-చలాన్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌ను సరఫరా చేసి, నిర్వహించేందుకు 2018లో 'డేటా ఇవాల్వ్' సంస్థకు మూడేళ్ల కాల పరిమితితో కాంట్రాక్టు దక్కింది. ఈ ఒప్పందం గడువు 2021 డిసెంబరు 31తో ముగిసింది.

# మా తెలుగు తల్లి గేయంలో లిరిక్స్ మార్చాల్సిన దుస్థితి వచ్చింది

ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంకటనగరం సమీపంలో ఆంధ్రా పేపర్ మిల్స్ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు గోదావరిలో కలుస్తున్న ప్రాంతాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్.. పరిస్థితిని స్వయంగా పరిశీలించి అధికారులను ప్రశ్నించారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు నేరుగా గోదావరిలో కలవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. వెంటనే కలుషిత నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు. నివేదికలు వచ్చిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి నదులను కలుషితం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా గోదావరి కాలుష్య నివారణ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. కాలుష్య నియంత్రణ, వ్యర్థాల విడుదలపై నిరంతర పర్యవేక్షణతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.గోదావరి, కృష్ణా నదుల ప్రస్తుత పరిస్థితిపై స్పందించిన పవన్ కల్యాణ్.. "మా తెలుగు తల్లి గేయంలో గోదావరి, కృష్ణమ్మల గలగలలు అని పాడుకుంటాం. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే గోదావరి, కృష్ణమ్మ వెలవెల అని పాడుకోవాల్సిన దుస్థితి కనిపిస్తోంది" అని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పవన్ తెలిపారు. పవిత్ర గోదావరి నదిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. కాలుష్య నియంత్రణ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.రాజమండ్రిలో గోదావరి నది కాలుష్య పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నదుల ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "మన సంస్కృతిలో భాగమైన 'మా తెలుగు తల్లి' గేయంలో.. గోదావరి, కృష్ణమ్మల 'గలగల'లు అని ఎంతో గర్వంగా పాడుకుంటాం. కానీ, నేడు పరిశ్రమల వ్యర్థాలతో నదులు మురికికూపాలుగా మారుతున్న తీరు చూస్తుంటే.. భవిష్యత్తులో గోదావరి, కృష్ణమ్మ 'వెలవెల' అని పాడుకోవాల్సిన దుస్థితి కనిపిస్తోంది" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అటు రాజకీయ, ఇటు సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.పరిశ్రమల నుంచి వెలువడుతున్న విష వ్యర్థాలు నేరుగా పవిత్ర గోదావరి నదిలో కలవడం పట్ల పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నదిలోని కలుషిత నీటి నమూనాలను (శాంపిల్స్) తక్షణమే సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఆ నివేదికలు చేతికి వచ్చిన వెంటనే పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించిన ఫ్యాక్టరీలపై కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. నదులను కలుషితం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.దశాబ్దాలుగా నగరానికి శాపంగా మారిన ఈ కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పవన్ తెలిపారు. ఇందులో భాగంగానే గోదావరి కాలుష్య నివారణ కోసం ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అధికారికంగా ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ నదిలోకి వ్యర్థాల విడుదలను నిరంతరం పర్యవేక్షిస్తుందని, కాలుష్య నియంత్రణ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా పారిశ్రామికవేత్తలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు స్పష్టం చేశారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన బిడ్డగా రాష్ట్రంలోని రైతులు బాధపడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన ఒక మాట మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై ధర్నా చేస్తున్నరు. అటువైపుగా బస్సు నడుపుతున్నటువంటి డ్రైవర్ అశోక్ ప్రజా సమస్యల మీద స్పందించిర్రు. ధర్నా బాగానే చేస్తున్నరు కానీ రైతులు ఆగమైతున్నరు.. వడ్లు కొనుర్రి, మక్కలు కొనుర్రి అని సాటి మనిషిగా స్పందించిండు. ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన బిడ్డగా.. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా వడ్లు, మక్కలు కొనుర్రి అని చెప్పుడు తప్పా..? అని ప్రశ్నించారు.ప్రజలకు ప్రజాస్వామ్యంలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ మనందరికీ మాట్లాడే స్వేచ్ఛనిచ్చారు. ఒక డ్రైవర్‌గా ఆయన స్పందిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక నియంతృత్వ వైఖరితో డ్రైవర్‌ను సస్పెండ్‌చేశారు.

# ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన వెల్లడించారు.ఈ ఏడాది ఎడ్‌సెట్ పరీక్షకు మొత్తం 19,880 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 19,741 మంది అర్హత సాధించినట్లు మంత్రి లోకేష్ తన ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచి, అర్హత సాధించిన అభ్యర్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉత్తమ ఉపాధ్యాయులుగా రాణించాలని ఆకాంక్షించారు.అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ **cets.apsche.ap.gov.in** ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అదనంగా, 9552300009 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకునే సదుపాయాన్ని కల్పించారు. ఎడ్‌సెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు తదుపరి కౌన్సెలింగ్‌కు హాజరై, రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలు పొందుతారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ ఒ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 'ఏపీ ఎడ్‌సెట్-2026' ఫలితాలను విడుదల చేశారు. ఈ సంవత్సరం ఫలితాల్లో విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచగా.. ఫలితాల్లో 99.3 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది పరీక్షకు మొత్తం 19,880 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో ఏకంగా 19,741 మంది అర్హత సాధించారు. దీంతో ఈసారి ఎడ్‌సెట్ (జుంజజు)లో 99.30 శాతం అద్భుతమైన ఉత్తీర్ణత నమోదైంది. ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకుని, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దేందుకు తదుపరి అడుగు వేస్తున్న అభ్యర్థులందరికీ ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, అలాగే ఈసారి సరికొత్తగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలను పొందే వెసులుబాటు కల్పించామని ఆయన పేర్కొన్నారుఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, ఎనర్జీ స్పెషల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సింగరేణి జనరల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్ పొట్రు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎంపీ బలరామ్ నాయక్, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, విజయ రమణారావు, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారాయణ, మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు, కోవా లక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని భట్టి పేర్కొన్నారు. తెలంగాణకు కొంగు బంగారంగా ఉన్న సింగరేణితో పాటు, కోల్ బెల్ట్ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ తరఫున, అలాగే ప్రభుత్వం తరఫున కోల్ బెల్ట్ లో ఇచ్చిన హామీల అమలు విషయంలో తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించగలిగే కొత్త బ్లాకులను సింగరేణి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

# కత్తి, గొడ్డలి అంటూ అంతరించిపోయిన ఫ్యాక్షన్‌కి చంద్రబాబు జీవం పోస్తున్నాడు

శ్రీకాకుళంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కూటమి పాలనలో సీఎం కార్యాలయం పూర్తిగా అవినీతిమయంగా మారిపోయిందని, ఎమ్మెల్యేలు ప్రతి పనికీ రేటు కట్టి దోచుకుంటున్నా వారిని అదుపు చేసే ధైర్యం చంద్రబాబుకి లేదని వెల్లడించారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన పోలీసులతోనే చంద్రబాబు నేరాలు చేయిస్తున్నాడని మండిపడ్డారు. ఆయనలో ఎంత భయం లేకపోతే సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎవరైనా పోస్టు పెట్టినా క్రిమినల్ కేసులు పెడతారని ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పిన మాటలకు రెండేళ్ల కూటమి పాలన పూర్తి భిన్నంగా ఉందని, రెండేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయి, ఏరంగం చూసినా అధోగతి పాలై కనిపిస్తోందని అన్నారు. వైయస్ జగన్ పై వ్యక్తిత్వ హననం చేసి, గొడ్డలి పార్టీ అంటూ వైయస్సార్‌సీపీని బూచిగా చూపించే కుట్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. వైయస్ జగన్ గారిని క్రిమినల్, ఫ్యాక్షనిస్టు అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ నాణ్యమైన విద్య, వైద్యం అందించడం, ఆర్బీకే సెంటర్లు పెట్టి రైతులకు అండగా నిలబడటం క్రిమినల్ చర్యలా? కరోనా సంక్షోభంలో ప్రజల ప్రాణాలను కాపాడుకోవడం ఫ్యాక్షనిజమా? అని ప్రశ్నించారు. కరోనా సమయంలో చంద్రబాబు సీఎంగా ఉండి ఉంటే సగం రాష్ట్రం ఖాళీ అయ్యేదని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు స్పష్టం చేశారు. పాలనా వైఫల్యాలను, అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. అసత్యమైన, అసందర్భమైన అంశాలతో ప్రజలను డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అనుభవజ్ఞుడిని, విజనరీనని చెప్పుకుని, సంపద సృష్టిస్తానని నమ్మబలికి రెండేళ్లలో ప్రజలను తీవ్రంగా వంచించాడు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతానని హామీ ఇవ్వడంతో నిజమేనని నమ్మి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలను నట్టేట ముంచేశాడు. వైయస్ జగన్ గారికన్నా మిన్నగా పాలన అందిస్తానని చెప్పినందుకే అనుభవజ్ఞుడు కాబట్టి చేస్తాడేమోనని ప్రజలు భ్రమపడి ఓటేశారు. కానీ చంద్రబాబు రెండేళ్ల పాలనలో ఏ రంగం చూసినా అధోగతి పాలైంది. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకుండానే సంపద సృష్టించడానికి దారి చూపించమని అడిగి ప్రజల ఆశలపై నీళ్లు చల్లాడు. రెండేళ్లుగా ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక పిల్లలు చదువులు మానేస్తున్న పరిస్థితులు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఎన్నికల్లో చంద్రబాబు చెప్పిన మాటలకు, ఇప్పుడున్న పరిస్థితులు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి. ఉద్యోగులకు కనీసం పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసే దిక్కు కూడా లేకుండా పోయింది. డీఏ బకాయిల గురించి ప్రశ్నిస్తే ఉద్యోగులపై వేటు వేసే దారుణ పరిస్థితులు తీసుకొచ్చాడు. నిత్యవసర ధరలు ఆకాశాన్నంటి సామాన్యుడు అల్లాడిపోతున్నాడు. బ్లాక్ మార్కెటింగ్‌తో టీడీపీ నాయకులు జేబులు నింపుకొంటున్నారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దివంగత నేతలను వివాదాల్లోకి లాగుతున్నారు

గోల చేస్తున్నారని విమర్శించారు.సొంతంగా ఎదిగే సత్తా లేక తమ పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దివంగత నేతలను వివాదాల్లోకి లాగుతున్నారని ఆరోపించారు. పగబట్టి తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన పచ్చ చొక్కా నాయకులు ఉత్తములు అయిపోరని ఆకాశం మీద ఉమ్మేస్తే అది తిరిగి ఎక్కడ పడుతుందో రెండేళ్లుగా అధ్వాన్న పాలన సాగిస్తున్న అపర మేధావులు తెలుసుకోవాలని హితవు పలికారు.సంక్షేమం అభివృద్ధి అనే పదాలకు కేవలం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే చిరునామా అని షర్మిల పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా మన పర అనే భేదం లేకుండా పరిపాలన సాగించిన మహనీయుడు వైఎస్ఆర్ అని శ్లాఘించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంట్ లాంటి విప్లవాత్మక పథకాలు కేవలం వైఎస్ఆర్ పరిపాలనలోనే సాధ్యమయ్యాయని చెప్పారు.పోలవరం ప్రాజెక్టును మొదలుపెట్టి కేవలం ఐదేళ్లలోనే 33 శాతం పనులను వైఎస్ఆర్ పూర్తి చేస్తే ఆ తర్వాత రెండు సార్లు సీఎం అయిన చంద్రబాబు నాయుడికి మిగిలిన పనులు పూర్తి చేయడం చేతకాలేదని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేయడం చేతకాలేదని మాట ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇవ్వడం చేతకాలేదని మహిళలకు ప్రతి నెలా ఇస్తామన్న రూ.1500 ఇవ్వడం చేతకాలేదని ఎండగట్టారు.వైఎస్ రాజారెడ్డి చరిత్రను వక్రీకరిస్తే రాయలసీమ ప్రజలు ఎంతమాత్రం హర్షించరని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఆనాడు సీమలో జరిగిన అరాచకాలను ఎదురించి పేదల పక్షాన నిలబడిన గొప్ప వ్యక్తి రాజారెడ్డి అని కొనియాడారు. కడప జిల్లా ప్రజల కోసం 1973 లోనే ఆయన 70 పడకల ఆసుపత్రిని నిర్మించి ఉచిత వైద్యం అందించారని గుర్తు చేశారు. పేద బిడ్డల ఉన్నత చదువుల కోసం డిగ్రీ కాలేజీని పాలిటెక్నిక్ కళాశాలను కట్టించి ఉచిత విద్యను అందించిన ఘనత ఆనాడు కడప జిల్లాలో ఆయనకే దక్కిందన్నారు. ఎంతో మంది పేదల జీవితాలను నిలబెట్టిన మహా మనిషిని తప్పుగా చిత్రీకరించడం తగదన్నారు.మహానేత వైఎస్ఆర్ పై ఎంత బురద జల్లాలని చూసినంత మాత్రాన సూర్యుడి కాంతి తగ్గదన్నట్లు ఆయన కీర్తిని చిన్నచేయలేరని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కుహనా మేధావులైన టీడీపీ నేతలు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా వైఎస్ఆర్ ఒక మహానాయకుడని కొనియాడారు. వైఎస్ఆర్ లేరన్న వార్త విని అప్పట్లో ఏకంగా 700 మంది గుండెలు పగిలి మరణించారని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతి ఇంటి పూజ గదిలో ఆ మహానేతకు స్థానం దక్కిందని ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల గుండెల్లో ఉన్న స్థానాన్ని ఎవరూ చెరపలేరని చెప్పారు.ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసి నిందలు వేయాలని చూసినా అపర భగీరథుడి లాంటి వైఎస్ఆర్ మీద మచ్చ తేలేరన్నారు. నేడు కడప జిల్లాలో ఫ్యాక్షనిజం లేదు అనడానికి వైఎస్ఆర్ తీసుకున్న చర్యలే కారణమనేది జగమెరిగిన సత్యమని పేర్కొన్నారు. అవగాహన రాహిత్యంతో దివంగత నేత వైఎస్ఆర్ ను నిందించాలని చూడటం ముఖ్యమంత్రి చంద్రబాబు టీంకు తగదని ఇకనైనా ఒట్టి మాటలు కట్టిపెట్టి ఓట్లేసిన ప్రజలకు మేలు తలపెట్టాలని డిమాండ్ చేశారు.మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో రెండవ రోజు కొనసాగుతున్న ఒత్తిడి నివారణకు పోలీసులకు యోగా, ధ్యాన శిక్షణ

పోలీసుల మానసిక ప్రశాంతతకే 'హార్ట్‌ఫుల్‌నెస్' మెడిటేషన్.






కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బందికి హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల మెడిటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కొనసాగింది. జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది యోగా, ప్రాణాయామం, ధ్యాన సాధన చేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్లు శ్వాసక్రియలు, ఏకాగ్రత పెంపొందించే సాధనలు, మానసిక ఒత్తిడి తగ్గించే ధ్యాన విధానాల పై శిక్షణ అందించారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత పెరిగి విధి నిర్వహణలో మరింత సమర్థత సాధించవచ్చని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డిఐజి కార్యాలయంలో రెండవ రోజు కొనసాగుతున్న హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం

పోలీసుల మానసిక ప్రశాంతతకే 'హార్ట్‌ఫుల్‌నెస్' మెడిటేషన్.






కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందికి మానసిక ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణ కోసం హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రత్యేక మెడిటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కొనసాగింది. పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన చేశారు. పోలీసు విధుల్లో ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళనలను తగ్గించేందుకు యోగా, ధ్యానం ఎంతో ఉపయోగపడతాయని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఓ మాధవి, సిఐ తిక్కస్వామి, డిఐజి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# యువత పొగాకు కంపెనీల మాయాజాలంలో పడొద్దు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ




కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్: దేశంలో ముఖ్యంగా యువత పొగాకు కంపెనీలు చేసే మాయాజాలంలో పడవద్దని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నందు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 నీ పురస్కరించుకొని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడం అంటే కేవలం సిగరెట్ తాగడం మాత్రమే కాదని గుట్కా పాన్ మసాలా ఈ సిగరెట్ హుక్కా, నషమ్ వంటివి తీసుకున్న కూడా కాన్సర్ బారిన పడతారని తెలిపారు. కాన్సర్ తో పాటు గుండెపోటు, పక్షపాతం వంధ్యత్వం లాంటి సమస్యలు కూడా వస్తాయని హెచ్చరించారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి ఎస్ కే ప్రకాష్ మాట్లాడుతూ క్యాన్సర్ అంటే కేవలం ఊపిరితిత్తుల క్యాన్సర్ మాత్రమే అని చాలా మంది ప్రజలు అనుకుంటున్నారని ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అన్నవాహిక, పెద్దప్రేగు, లివర్ క్యాన్సర్ లాంటివి అనేక క్యాన్సర్ లు ఉన్నాయని ఇవన్నీ కూడా పొగాకు ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా సంభవిస్థాయిని యువత వీటి గురించి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద మాట్లాడుతూ దేశానికి యువత ప్రధానమని అదే యువత పొగాకు ఉత్పత్తులకు బానిస కావడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. పొగాకు మత్తుకు బానిస అయిన వారికి ప్రత్యేక చికిత్స విధానాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అందులో డి అడిక్షన్ సెంటర్ లు ముఖ్యమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి నాయక్, అతిథులుగా డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ రూఫస్, అసిస్టెంట్లు డా. నాగరాజు, డా చంద్రశేఖర్, డా. సుమన్, లెక్చరర్ సురేష్,ఎన్టిసిపి సైకాలజిస్టు చంద్రశేఖర్, సోమశేఖర్, ఎస్సార్ బ్రయన్, పీజీ వైద్యులు డా.కార్తీక్, డా. సురేష్, డాక్టర్ శ్రీలక్ష్మి హెల్త్ సూపర్వైజర్లు సాయిరాం మాధవరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్ట నిత్య నేరం



బండి ఆత్మకూరు, మే 26, యువతరం న్యూస్:- మండలంలోని సంత జూటూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొని కిషోరి వికాస అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టనిత్య నేరమని 18 సంవత్సరాల లోపు వివాహ ప్రయత్నాలు జరిపినట్లైతే టోల్ ఫ్రీ నంబర్ 1098 కి ఫోన్ చేయాలని పిల్లలుచదువుకుంటూ ,లక్ష్యాల వైపు అడుగులు వేయవలసిన చిన్న వయసులోనే వివాహమనే పెద్ద బాధ్యత వలన బాలికలు మానసిక ఆందోళన, ఒత్తిడి వలన భవిష్యత్తు అవకాశాలను కోల్పోయి , రక్తహీనత ఏర్పడి తల్లి మరియు బిడ్డకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తి సామాజిక అపహాస్యం, వివక్షకు గురవుతారని,కౌమారదశ గర్భధారణకు బాధ్యులైన వారు ఫోక్సో మరియు బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు . విద్యతోనే బాలబాలికల జీవితాలు మెరుగు పడతాయని కావున సమగ్ర ప్రణాళికతో సరైన నిర్ణయాలతో భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ప్రలోభాలకు లొంగకుండా సత్ప్రవర్తన తో చదువుల్లో రాణిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచిస్తూ పోక్సో చట్టంపై అవగాహన కలిగించి, మీ ప్రాంతం లో ఎక్కడ బాల్య వివాహం జరుగుతున్నా టోల్ ఫ్రీ నెంబర్ 1098కి ఫోన్ చేయవలసిందిగా, తెలియపరచిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఈరమ్మ, ఆశా వర్కర్, అంగన్వాడి సిబ్బంది, కిషోర బాల బాలికలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించాలి




ప్రతి అర్హ్వత కలిగిన ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలి.

జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి.



కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి అధికారులను ఆదేశించారు. విజయవాడ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించిన కార్యాచరణ, కాలపట్టిక, విధివిధానాలపై సమగ్ర సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాజకీయ పార్టీలతో సమన్వయం కీలకం ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఈఓలు, ఈఆర్ఓలు కాలానుగుణంగా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల ద్వారా ఎస్ఐఆర్‌కు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, విధానాలు, కాలపట్టికలు, కార్యాచరణపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశాలు నిర్వహించారని తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారం ముద్రణ, బీఎల్ఓ కిట్ల పంపిణీ ఈ-రోల్ ఫ్రీజ్ పూర్తయిన వెంటనే ఎన్యూమరేషన్ ఫార్ముల తయారీ చేపట్టాలని అధికారులకు సూచించామన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యాచరణ షెడ్యూల్ క్రింది విధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ప్రిపరేషన్, ట్రైనింగ్, ప్రింటింగ్ తదితర కార్యక్రమాలు జూన్ 5వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేపట్టే "హౌస్ టు హౌస్ వెరిఫికేషన్" కార్యక్రమం జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ జూలై 14న పూర్తి చేయనున్నట్లు తెలిపారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ స్వీకరణ జరుగుతుందని, వాటి పరిష్కార ప్రక్రియ జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 22న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల అధికారులు కర్నూలు- మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్,కోడుమూరు - ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ- ఆర్డీవో చిన్న ఓబులేసు, ఆలూరు -హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డీసీ రామసుబ్బయ్య, మంత్రాలయం- ఎస్డీసీ అనురాధ, ఆదోని ఒ ఎమ్మిగనూరు ఇన్‌చార్జ్ ఆర్డీవో మధుసూదన్, ఎలక్షన్స్ సెల్ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# శకునాలలో బడి బాట కార్యక్రమానికి అనూహ్య స్పందన

ఉపాధ్యాయుల ఇంటింటా ప్రచారం.

కర్నూల్ ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట,బడి పిలుస్తుంది రా కార్యక్రమాల లో భాగంగా ఓ ర్వకల్ మండలంలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. పాఠశాలలో విద్యార్థులను చేర్పించండని ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓర్వకల్ మండల విద్యాశాఖ అధికారి ఓంకార్ యాదవ్ పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ర్యాలీగా గ్రామంలోని కూడళ్లలో మానవహారం చేస్తూ ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దండి అంటూ నినాదాలు చేశారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ శకునాల పాఠశాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో తమ తమ పిల్లలను చేర్పించాలని పిలుపునిచ్చారు.ఉన్నత పాఠశాలలో 83% ఉత్తీర్ణతతో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కార్పొరేట్ స్థాయి విద్యార్థుల మార్కులను శకునాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సాధించారని గుర్తు చేశారు. 557,527, 521మార్కులతో పాటు 8 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారని పాఠశాలలోని సుమారు 70% విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యారని.. లక్షలు ఖర్చు చేసి చదివించిన కూడా ఇంతకంటే మించి రిజల్ట్ తెప్పించలేరని ఒత్తిడి లేని విద్యను పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్నారని వివరించారు. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రధానోపాధ్యాయిని కమతం సునీత మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఇద్దరేసి చొప్పున ఉపాధ్యాయులు ఉన్నారని క్రమశిక్షణతో కూడిన మంచి విద్యను అందిస్తున్నందున తమ పాఠశాలకు ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధనకలిగామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం వలన ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాల వివరాలను వారికి వివరించారు. తల్లికి వందనం ద్వారా రూ. 15000, విద్యార్థులకు సమ దుస్తులు, బూట్లు, సాక్స్,లు బెల్టు, పాఠ్యపుస్తకాలతో పాటు , నోట్ బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం తో పాటు ఐ ఎఫ్ పి ప్యానల్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన, విశాలమైన క్రీడా మైదానంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని కల్పించే క్రీడలు, యోగా, ప్రాణాయామం, క్రమశిక్షణ కల్పించే మాస్ డ్రిల్, గ్రంథాలయ సౌకర్యము, సైన్స్ ప్రయోగశాల వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలకు అందించబడతాయని తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో పిల్లల చదువు కోసం ఇక పై లక్షల రూపాయలు ఖర్చు చేయడం అవసరం లేదని, చదువు కోసం ఖర్చు పెట్టే ప్రతి ఒక్క రూపాయి ఆదా చేసుకుని రేపు విద్యార్థుల భవిష్యత్తు కోసం దాచి ఉంచాలని సూచించారు. ఇంటింటా ప్రచారంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించిందని ప్రధానోపాధ్యాయిని కమతం సునీత సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నాసిర్ అలీ, గజేంద్రుడు, కృష్ణప్ప, కుమారమ్మ వ్యాయామ ఉపాధ్యాయులు ఎం ఎం డి భాషా,నరసింహులు ల్యాబ్ అసిస్టెంట్ అలీశీ తదితరులు పాల్గొన్నారు.



# పాణ్యం నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ ల కీలక అవగాహనా సమావేశం విజయవంతం







కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కెవిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ (హ్యాంగ్ అవుట్) నందు పాణ్యం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ (బిఎల్ఏ )ల అవగాహనా సమావేశం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్.ఐ .ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ - ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియపై ఈ కీలక సమావేశం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో, ఎస్ .ఐ .ఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర గ్రామాలు, వార్డుల స్థాయిలో అత్యంత కీలకమని వివరించారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...వచ్చే నెల 15-06-2026 నుండి 14-07-2026 తేదీ వరకు బి ఎల్ ఏ లకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా చొరవ చూపాలని, అనర్హులు లేదా తప్పుడు ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం వాటి తొలగింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పార్టీ తరపున ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పనిచేసి, ఓటర్ల జాబితా పూర్తి పారదర్శకంగా ఉండేలా కృషి చేయాలని కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, పాణ్యం నియోజకవర్గం అబ్జర్వర్ గుండంసూర్యప్రకాష్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి పాణ్యం నియోజకవర్గ నాయకులు, బూతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలప్పుడు 'అన్న క్యాంటీన్ల'కు విరాళాలు ఇవ్వండి

పేదవారికి అన్నం పెట్టడంలో నిజమైన సంతృప్తి.

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

మధ్యాహ్న భోజనానికి విరాళం ఇచ్చిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ .



కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : కుటుంబ శుభకార్యాలు, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, స్మారక దినాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో 'అన్న క్యాంటీన్ల'కు విరాళాలు అందించి పేదలకు అన్నదానం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు నగర ప్రజలకు పిలుపునిచ్చారు. సమాజంలోని నిరుపేదలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణలో సంపన్నుల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పేదవారికి అన్నం పెట్టడంలో లభించే ఆనందం, సంతృప్తి ఎంతో గొప్పదని తెలిపారు. నగరంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులు ముందుకు వచ్చి అన్న క్యాంటీన్ల నిర్వహణకు తోడ్పాటు అందించాలని కోరారు. అన్న క్యాంటీన్లలో అల్పాహారం ఒక్కో ప్లేట్‌కు రూ.22 వ్యయం అవుతుండగా ప్రభుత్వం రూ.17 సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. అలాగే మధ్యాహ్న, రాత్రి భోజనానికి ఒక్కో ప్లేట్‌పై రూ.34 వ్యయం అవుతుండగా ప్రభుత్వం రూ.29 సబ్సిడీ భరిస్తోందన్నారు. అందరి సహకారంతో మరింత మందికి భోజన సేవలు అందించగలమని కమిషనర్ పేర్కొన్నారు. నగరంలో 6 అన్న క్యాంటీన్లు ఉన్నాయని, ఒకరోజు ముందే విరాళం చేస్తే, దాత కోరిన రోజు భోజనం అందిస్తామని పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో చెల్లించే దాతలు నగరపాలక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. విరాళాలు అందించే దాతల వివరాలను అన్న క్యాంటీన్ స్క్రీన్‌లో ప్రదర్శించడంతో పాటు ప్రభుత్వం అభినందన సర్టిఫికెట్ అందజేస్తుందని తెలిపారు. కమిషనర్ పిలుపు మేరకు నగరపాలక సంస్థ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ తన తల్లి స్మారకార్థం అన్న క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా అందించారు. దీంతో అతన్ని కమిషనర్ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్డుదారులందరికీ సమయానికి నాణ్యత తో రేషన్ సరుకుల పంపిణీ

**అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు.**

**దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయాలి.**

**డెలివరీ బాయ్స్ గ్యాస్ సిలిండర్ కు అదనంగా డబ్బు వసూలు చేయకూడదు.**

**జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**





కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : జిల్లాలో చౌక ధరల దుకాణాల ద్వారా కార్డుదారులందరికీ రేషన్ సరుకులు నాణ్యంగా, సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో రేషన్ బియ్యం పంపిణీ, ఈ-పోస్ యంత్రాల పనితీరు, ఎఫ్.పి. షాపుల నిర్వహణ, అక్రమ రవాణా నివారణ చర్యలు, అర్హులందరికీ సరుకుల పంపిణీ, దీపం పథకం అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులందరికీ సకాలంలో నాణ్యమైన సరుకులు అందించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సరుకులు సకాలంలో అందుతున్నాయా? నాణ్యత ఎలా ఉంది? ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నారా? వంటి అంశాలపై ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తోందన్నారు.ప్రజలకు సరుకులు సక్రమంగా, సమయానికి అందడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన సరుకులు అందించడమే లక్ష్యమని, ఎవరూ డబ్బులు వసూలు చేయరాదని హెచ్చరించారు. అక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్లయితే ప్రజలు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ పంపిణీ ప్రతి నెల 1వ తేదీ నుంచి 10 లేదా 12వ తేదీలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెలా 25 వ తేదీ నుంచి వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించడం జరుగుతోందన్నారు. ఎఫ్.పి. షాపుల విషయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఏదైనా షాప్‌పై చర్యలు తీసుకోవాల్సి వచ్చినా ప్రజలకు సరుకుల పంపిణీ ఆగకుండా పక్క షాపులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సరఫరా కొనసాగించే విధంగా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ ప్రతి ఎఫ్.పి. షాప్‌లో ఎంత శాతం పంపిణీ పూర్తయింది, ఎంత నిల్వ ఉంది వంటి వివరాలను నిరంతరం పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే దీపం పథకంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్ పరిధిలో ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. కొంతమంది డీలర్లు ఉచితంగా ఇవ్వాల్సిన సిలిండర్లపై అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి జరిమానాలు కూడా విధించామని వెల్లడించారు. దీపం పథకం అమలులో భాగంగా డెలివరీ బాయ్స్ ప్రవర్తనపై కూడా ఫిర్యాదులు వస్తున్నాయని, ఇప్పటికే 14 మంది డెలివరీ సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ప్రజల సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. సరైన సేవ అందితే అందిందని, సమస్య ఉంటే సమస్య ఉందని ప్రజలు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ కు అదనంగా డబ్బు వసూలు చేయకూడదని తెలిపారు. సిలిండర్ అందచేసే సమయంలో ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించేలా ఏజెన్సీ లు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం పూర్తి స్థాయిలో చేరేలా అధికారులు, డీలర్లు, ఏజెన్సీలు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... విజిలెన్స్ కమిటీ సభ్యులు ముఖ్యంగా రెండు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. మొదటిగా, అర్హులైన రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు సమయానికి, పూర్తి స్థాయిలో అందుతున్నాయో లేదో పర్యవేక్షించాలని, రెండవదిగా ప్రజలకు పంపిణీ చేయాల్సిన సరుకులు ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమంగా మళ్లింపుకు గురికాకుండా చూడాలని తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని విజిలెన్స్ కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న హోమ్ డెలివరీ సదుపాయం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా ఆ సేవలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ రవాణా, రేషన్ సరుకుల డైవర్షన్‌పై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణా గుర్తించిన వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తున్నామని, ప్రతి వారం 15 నుండి 20 కేసుల వరకు విచారణ చేపడుతున్నామని వెల్లడించారు. గతంలో సీజ్ చేసిన వాహనాలపై కూడా విచారణ పూర్తయ్యాక సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించి వాహనాలను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఈ కేసులపై ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఆదోని, పత్తికొండ ప్రాంతాల నుంచి అక్రమ రవాణా జరుగుతోందని మీడియాలో వచ్చిన కథనాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని, సంబంధిత అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు. అవసరమైన చోట 6-ఏ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విజిలెన్స్ కమిటీలలో నాన్-అఫిషియల్ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉద్దేశం ప్రజల్లో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమేనని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అధికారులు గుర్తించలేని సమస్యలను ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వినియోగదారుల ప్రతినిధులు తెలియజేస్తే సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. డీలర్స్ అసోసియేషన్, ఎన్జీవోలు, వినియోగదారుల సంఘాలు తదితర వర్గాల ప్రతినిధులతో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా, రేషన్ సరుకులు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పౌరసరఫరాల శాఖ అధికారులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, పోలీసు శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.. గత కొద్ది నెలల క్రితం ఆదోని ప్రాంతంలో నిర్వహించిన తనిఖీలలో పట్టుబడిన అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి దశలో కట్టుదిట్టమైన నిఘా అవసరమని తెలిపారు. చెక్‌పోస్టులు, రైస్ మిల్లులు, గోదాములు, రవాణా మార్గాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రేషన్ సరుకులు పంపిణీ, గ్యాస్ సిలిండర్ల సరఫరా అంశాలపై కమిటీ సభ్యులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జూలక్కల్ గ్రామంలో కిశోర్ బాలికలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం





కర్నూల్ ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే1 నుంచి జూన్ 9వ తేదీ వరకు కిషోర్ బాలికలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతున్నాయి. అందులో భాగంగా గూడూరు మండలము జూలక్కల్ గ్రామములో సూపెర్వైసర్ పద్మావతి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అయితే 8వ రోజు భాగంగా శారీరక వ్యాయామం ప్రాముఖ్యత(క్రీడలు, ఆటలు మరియు యోగ పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సోషియల్ వర్కర్ యన్ నరసింహులు మాట్లాడుతూ మానవ జీవితములోశారీరక వ్యాయామము చాలా ముఖ్యమైనది. ప్రస్తుత ఆధునిక యుగములో యాత్రిక జీవనంలోప్రతి మనిషి శారీరక శ్రమ వల్ల మానసిక వత్తిడికి గురవుతురన్నారు. అందువల్ల ప్రతిరోజు శారీరక వ్యాయామం చేయడంవల్ల మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చారన్నారు. మరియు బాల బాలికలు చదుతో పాటు ముఖ్యంగా శారీరక వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండవచ్చురన్నారు. ఆటలు, క్రీడలు రోజు ఆడడం వల్ల ఆత్మ విశ్వాసం ము ,నాయకత్వ లక్షణాలు మరియు స్నేహం పూర్వక వాతావరణాన్ని పెంపొందించుకోవచ్చురన్నారు. కావున ప్రతి మనిషి ప్రతిరోజు రోజుకి 30 నిమిషాల పాటు శారీరక వ్యాయామం చేయడము వల్ల శారీరకంగా మరియు మానసికంగా ని దృఢంగా ఉండడమే కాకుండా అనేక రకాల వ్యాధుల నుండి మనము రక్షించబడతామన్నారు. సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ కిషోర్ బాలికల అభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుకట్టగా నిలస్తున్నాయన్నారు. కిషోర్ బాలికలు ముఖ్యంగా సామాజిక అంశాల పట్ల అవగాహనతో పాటు మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని తెలియజేస్తూ, ముఖ్యంగా సామాజిక అంశాల్లో బాల్య వివాహాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బాల్య వివాహాల పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు చిన్నవయసులో చిన్న వయసులోనే తమ పిల్లలకు వివాహాలు చేస్తున్నారన్నారు. దీనివల్ల ముఖ్యంగా ఆడపిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. అమ్మాయిలకి కచ్చితంగా 18 సం, అబ్బాయిలకు 21 సం,పూర్తయిన తర్వాతనే వివాహాలు చేయాలని లేని పక్షంలో బాల్య వివాహ నిషేధ చట్టం కింద ఒక లక్ష రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష ఉంటుందని మరియు నాన్ బేలబుల్ అప్లికేబుల్ అవుతుంద ని ఈ సందర్భంగా తెలిపారు. కిషోర్ బాలికలు తమ వ్యక్తిగత ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు సమతుల్య ఆహారముతో పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు ఎందుకనగా కిషోర్ బాలికలు పెరుగుదలకు అనుగుణంగా మంచి ఆహారము తో పాటు పౌష్టికాహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఎందుకనగా ఈ సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఆహారంలో అన్ని రకాల పోషక విలువలతో పాటు విటమిన్స్ ముఖ్యంగా రక్తహీనతను నివారించడానికి ఐరన్ ఉండే ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవడం వలన ఈ రక్తహీనతను అధిగమించడానికి దోహదపడతాయని తెలిపారు. అనంత రం బాల్య వివాహాల నిర్మూలన పై కిశోర బాల ,బాలికలు ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ మునిస్వామి అంగన్వాడి కార్యకర్త, ఆయా పాల్గొన్నారు.

# జలధార-జలహారతి తో కర్నూలు జిల్లాకు జలశోభ

**వాననీటిని ఒడిసిపట్టిన జలధార-జలహారతి.**





కర్నూలు ప్రతినిధి మే 26 యువతరం న్యూస్ : జిల్లాలో 'జలధార-జలహారతి' కార్యక్రమం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. వీబీ జీ రామ్ జీ పథకం సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం, జిల్లాలోని భూగర్భ జల మట్టాలను పెంచడమే కాకుండా, వేలాది మంది కూలీలకు ఉపాధి కల్పిస్తోంది. కర్నూలు జిల్లాలో చెరువుల పూడికతీత, మైనర్ ఇరిగేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కరువు నేలలో చిగురిస్తున్న ఆశలు. వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి 'జలధార జల హారతి' ఒక వరప్రసాదంగా మారింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో, జిల్లా యంత్రాంగం మైక్రో లెవల్ ప్లానింగ్‌తో ప్రతి గ్రామంలోనూ నీటి సంరక్షణ నిర్మాణాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా జిల్లాలో వేలాది సంఖ్యలో నీటి సంరక్షణ నిర్మాణాలు, చెరువుల పూడికతీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వర్షపు నీరు వృథాగా పోకుండా పనులు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగేందుకు దోహదపడుతోంది. వీబీ జీ రామ్ జీ (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) పథకం ద్వారా వేలాది మంది కూలీలు సొంత ఊర్లోనే ఉపాధి పొందుతున్నారు. జలధార కార్యక్రమం వల్ల జిల్లాలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలైన ఆస్పరి, కోసిగిలో నీటిమట్టం సాధారణంగానే తక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు కరువుతో బాధపడిన ఈ ప్రాంతాలకు జలధార జలహారతి కార్యక్రమం వరప్రదాయినిగా మారింది. ఆస్పరి, కోసిగి మండలాల్లో సకాలంలో పూడికతీత, కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టడంతో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకే చెరువులు, కుంటలు, కాలువలు జలకళను సంతరించుకున్నాయి. ఆస్పరి మండలం బనవనూరు గ్రామంలో కారుమంచి వంక కు సంబంధించిన ఫీడర్ చానెల్ 700 మీటర్ల పొడవునా రూ.188620/- వ్యయంతో పునరుద్ధరణ పనులు చేపట్టడంతో మొన్న వచ్చిన వర్షానికి కారుమంచి వంక నుండి వర్షపు నీరు ఫీడర్ చానెల్ కు రావడంతో సమీపంలో భూములు ఉన్న రైతులు ఫీడర్ కాలువ నిర్మాణం సంతోషం వ్యక్తం చేశారు. ఈ నీటితో సుమారు 80 ఎకరాల భూమి కి మేలు కలుగుతుంది. ఈ పని వలన భూగర్భ జలాలు పెరిగాయి, సమీపంలోని బోర్లు రీఛార్జ్ అయ్యాయని, గ్రామస్థులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే కోసిగి మండలంలో జలధార-జలహారతి పథకం కింద చేపడుతున్న పనులతో చెరువుల్లో వంకలు, వాగులు జలకళను సంతరించుకు న్నాయి. కొసిగి మండలంలో శనివారం అర్ధాత్రి కురిసిన భారీ వర్షం రైతుల పాలిట వరంగా మారింది. మండలంలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో జిల్లా కలెక్టర్, జేసీలు స్వయంగా ఇక్కడ పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భూగర్భజలాల పెంపునకు గల మార్గాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. తద్వారా మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు ఇప్పుడు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. దుద్ది గ్రామ సమీపంలో వంకల్లో తవ్విన చిన్న చిన్న గుంతల్లో నీరు సమృద్ధిగా నిల్వ ఉండడంతో భూగర్భ జలాలు రీఛార్జ్ కావడానికి ఇవి ఎంతగానో దోహదపడుతున్నాయి. కర్నూలు జిల్లాలో 6276 నీటి సంరక్షణ పనులను గుర్తించడం జరిగింది. ఇందులో 3,514 పనులు మంజూరు కాగా, 1882 పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు ఇప్పటివరకు రూ.145 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. ఇవి కాక జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ వల్ల మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ లకు సంబంధించి 83 చెరువులలో పూడిక తీత, ఫీడర్ చానల్స్ క్లీనింగ్, షట్టర్, స్లూయిస్ ల మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పట్టుదల, అధికారుల నిరంతర పర్యవేక్షణ,ప్రజల భాగస్వామ్యం తో కర్నూలు జిల్లాలో జలధార - జల హారతి పనులు వేగంగా జరుగుతున్నాయి. జలధార కేవలం ఒక పథకం కాదు, జిల్లా భవిష్యత్తుకు భరోసా. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు అందిపుచ్చుకోవడం వల్ల కర్నూలు జిల్లా జలసిరితో కళకళలాడనుందని ప్రజలు భావిస్తున్నారు.

# ప్రేమతో పరామర్శ సేవతో సంరక్షణఅగాపే ఆశ్రమం ప్రత్యేకత

**ఘనంగా 4వ వార్షికోత్సవ వేడుకలు ప్రేమ విందుతో సేవా కార్యక్రమాలు**





యాడికి మే 26 యువతరం న్యూస్ ; యాడికి మండలం కమలపాడు రోడ్డులోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమం 4వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, నిరాశ్రయులకు ప్రత్యేక విందు అందించారు.గత మూడు సంవత్సరాలుగా అనేకమంది వృద్ధులు, అనాథలు, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తూ మూడు పూటలా భోజనం, వైద్యసహాయం, అవసరమైన సదుపాయాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది ఆశ్రమం. ఆశ్రమ వ్యవస్థాపకుడు బత్తల ప్రసాద్ సేవా దృక్పథంతో ఎలాంటి కొరత లేకుండా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారని స్థానికులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు మాట్లాడుతూ, "మాకు సొంతవాళ్లు దూరమైనా, అగాపే ఆశ్రమం మాకు కొత్త జీవితం ఇచ్చింది. మూడు పూటలా భోజనం పెట్టి, మమ్మల్ని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నారు. దేవుడు ప్రసాద్ ని మరింత ఆశీర్వదించి ఇంకా వేలాది మందికి ఆశ్రయం కల్పించేలా చేయాలి" అని భావోద్వేగంగా తెలిపారు.అలాగే అగాపే ప్రార్థన మందిరం 15వ వార్షికోత్సవాన్ని కూడా అదే వేదికపై భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు పాస్టర్లు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రేమ విందు ఏర్పాటు చేయగా, ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్రత్యేక భోజనాలు వడ్డించి ఆనందింపజేశారు. సేవా భావంతో కొనసాగుతున్న అగాపే ఆశ్రమం కార్యక్రమాలను స్థానికులు అభినందించారు.

# పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ

**పీఎండీఎస్ తో రైతులకు సిరులు!**

**వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి**





పెద్దవడుగూరు, మే 26 (యువతరం న్యూస్): మండల పరిధిలోని మిడుతూరు గ్రామంలో ముందస్తు రుతుపవనాల పొడి విత్తన సాగు (పీఎండీఎస్) పద్ధతిలో సాగు చేసిన వివిధ పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, గుత్తి ఏడీఏ ఎం. వెంకటేశ్వర్లు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో అధికారులు పలువురు రైతుల పొలాలను క్షుణ్ణంగా పరిశీలించి, పంటల ఎదుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులకు పలు కీలక సూచనలు చేశారు. రైతు సుబ్బరాయుడు పొలం (4.00 ఎకరాలు): ఈయన గత మార్చి 25న నవధాన్యాల పద్ధతిలో వివిధ రకాల విత్తనాలను చల్లి పంట సాగు చేశారు. ఈ విధానం వల్ల నేలలో తేమ శాతం పెరగడమే కాకుండా, సూక్ష్మజీవుల సంఖ్య వృద్ధి చెంది జీవవైవిధ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని అధికారులు తెలిపారు. వాతావరణ వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం పెరగడంతో పాటు, ఈ పంట పశువుల మేతకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైతు సుదర్శన్ రెడ్డి పొలం (1.50 ఎకరాలు): ఈయన తన నివాస స్థలంలో పీఎండీఎస్ కింద కాయగూరల విత్తనాలను సాగు చేశారు. ప్రస్తుతం ఈ మొలకలు ఆరోగ్యకరంగా ఎదుగుతున్నాయని అధికారులు గుర్తించారు. రైతు కృష్ణారెడ్డి పొలం ఈయన పీఎండీఎస్ కింద పత్తి పంటలో అంతరపంటగా వివిధ రకాల విత్తనాలను సాగు చేశారు. దీని ద్వారా ఎకరాకు 1 నుండి 3 క్వింటాళ్ల వరకు అదనపు దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఇది రైతుకు అదనపు ఆదాయ వనరుగా మారుతుందని అధికారులు అంచనా వేశారు.తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పీఎండీఎస్ పద్ధతి ద్వారా సాగు చేయడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు భారీగా తగ్గుతాయన్నారు. ప్రకృతి అనుకూల విధానాల వల్ల భూసారం పెరుగుతుందని, రైతులందరూ ఇలాంటి ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కె. మునికృష్ణ, ఏఈఓ సునిత, ఎంపీడీఓ అర్చన, వ్యవసాయ శాఖ సిబ్బంది రాగి, శివశంకర్, బాలరాజు, శృతి, మౌనిక మరియు స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రేమతో పరామర్శ సేవతో సంరక్షణ అగాపే ఆశ్రమం ప్రత్యేకత

**ఘనంగా 4వ వార్షికోత్సవ వేడుకలు ప్రేమ విందుతో సేవా కార్యక్రమాలు**

యాడికి మే 26 యువతరం న్యూస్ ; యాడికి మండలం కమలపాడు రోడ్డులోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమం 4వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, నిరాశ్రయులకు ప్రత్యేక విందు అందించారు.గత మూడు సంవత్సరాలుగా అనేకమంది వృద్ధులు, అనాథలు, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తూ మూడు పూటలా భోజనం, వైద్యసహాయం, అవసరమైన సదుపాయాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది ఆశ్రమం. ఆశ్రమ వ్యవస్థాపకుడు బత్తల ప్రసాద్ సేవా దృక్పథంతో ఎలాంటి కొరత లేకుండా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారని స్థానికులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు మాట్లాడుతూ, "మాకు సొంతవాళ్లు దూరమైనా, అగాపే ఆశ్రమం మాకు కొత్త జీవితం ఇచ్చింది. మూడు పూటలా భోజనం పెట్టి, మమ్మల్ని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నారు. దేవుడు ప్రసాద్ ని మరింత ఆశీర్వదించి ఇంకా వేలాది మందికి ఆశ్రయం కల్పించేలా చేయాలి" అని భావోద్వేగంగా తెలిపారు.అలాగే అగాపే ప్రార్థన మందిరం 15వ వార్షికోత్సవాన్ని కూడా అదే వేదికపై భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు పాస్టర్లు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రేమ విందు ఏర్పాటు చేయగా, ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్రత్యేక భోజనాలు వడ్డించి ఆనందింపజేశారు. సేవా భావంతో కొనసాగుతున్న అగాపే ఆశ్రమం కార్యక్రమాలను స్థానికులు అభినందించారు.

# సి.ఎం నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన అగ్రికల్చర్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి





(డోన్ ప్రతినిధి మే 26 యువతరం న్యూస్) : విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారి క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన అగ్రికల్చర్ రివ్యూ మీటింగ్ కు హాజరైన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,రాష్ట్ర రైతు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సంబంధిత చైర్మన్ లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యువతరం న్యూస్ The Voice of youth

బుధవారం 27-05-2026

# తెలుగు వెలుగుల రారాజు చైతన్య రాజు



1. సాహిత్య కళ సుధలను చిమ్మే సారధి మీరు/ తెలుగు తల్లి కీర్తి కిరీటాన వెలుగుల దీప్తి మీరు/ చైతన్య సారస్వత పరిషత్తుకు చైతన్య స్వరూపం మీరే/ సేవలో తెలుగు సాహిత్యంలో మీది విశిష్ట రూపం/

2...మూడు. ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహణలో ఘనత వహించిన చైతన్య రాజు కృషి స్వర్ణాక్షరం / తెలుగు వైభవ గాధ లో మీ పేరు చిరస్థాయిగా నిలిచే శాసనం/ . కళా సంస్కృతి సాహితీ సేవా ప్రస్థానం మన తెలుగు భాష అమూల్య రత్నం / తెలుగు భాష వెలుగే శ్వాస ప్రపంచానికి తెలుగు జ్యోతిని చూపించిన ఘనుడు చైతన్య రాజు/

3. శ్రీ శ్రీ కళావేదిక తో సాహిత్య కళా చైతన్య వేడుకల వైభవం/ ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలమహోత్సవ కాంతులు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో/ జూన్ ఆరు,ఏడు తేదీలలో రాజమహేంద్రి లో సాహితీ కళారంగాల కవులు కళాకారులతో రంజిల్లగా/తెలుగు జాతి గౌరవం మరింత వెలిగేలా ప్రపంచానికి తెలిపేలా/

4..తెలుగు సాంస్కృతికి కిరీటం పెట్టిన సేవా గుణం మీది/ తెలుగు తల్లి ముద్దుబిడ్డగా సభల నిర్వహణలో తనదైన ముద్రతో అంకితభావంతో కృషి చేస్తున్న తపస్వి చైతన్య రాజు/గోదావరి తీరం గర్వించే మహోన్నత వ్యక్తిత్వం మీది/గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో మహా వైభవం ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభ వేడుకలు/

5..ప్రపంచ నలుమూలల తెలుగు జాతిని ఒకే వేదికపై కలిపిన మహోత్సవం అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలవేదిక మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు కోనసీమకే వెలుగు/ చిరునవ్వుతో ఆత్మీయంగా హృదయంలో తెలుగు వైభవాన్ని నింపుకొని / రాబోయే తరానికి తెలుగు భాషా వైభవాన్ని అంకితం చేస్తున్న మార్గదర్శి చైతన్య రాజు

6. చైతన్య రాజు పేరే చైతన్యానికి ఊపిరి/అందరినీ కలుపుకొని చిరునవ్వుతో మూడు ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం చేసిన ఘనుడు/తెలుగు కిరణాల స్పర్శ ఉత్సాహానికి ఊపిరి తెలుగు సూర్యుడు చైతన్య రాజు/కిమ్స్ వైద్య సేవలో కరుణామృతం పంచే దాతృత్వం/కే.వీ.వీ. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) కీర్తి చిరంజీవి/గోదావరి గడ్డ గర్వించే విద్యాదాత మీరు/మీ సేవలకు తెలుగులోకం కృతజ్ఞ తా వందనాలు తెలుపుతోంది/ నడక కవి ,అక్షర ప్రవీణ నల్లా నరసింహామూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

# ప్రభుత్వ బడిలో విద్యార్థుల్ని చేర్పిద్దాం..

ఊరి బడిని కాపాడుకుందాం...



బుక్కరాయసముద్రం మే 26 యువతరం న్యూస్ :- ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిల్ క్రిష్ బేగం, మరియు పిఎస్ హెచ్ఎం విజయసారథి, సిఆర్ఎంటి శివారెడ్డి, మరియు పాఠశాల సిబ్బంది అందరూ ర్యాలీగా వెంకటాపురం దయాలకుంటపల్లి గ్రామాలలో పర్యటించి వీధివీధిలోను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలు వాటిలో అమలవుతున్నటువంటి వివిధ కార్యక్రమాల గురించి నాణ్యమైన మధ్యాహ్న భోజనం డిజిటల్ క్లాస్ రూమ్లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు వ్యాయామ విద్య విశాలమైన ప్రాంగణం విశాలమైన తరగతి గదులు ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ షూస్ తదితర సదుపాయాలన్నీ మన ప్రభుత్వ పాఠశాలలో కలవని గత విద్యా సంవత్సరంలో 11 మంది విద్యార్థులు పదవ తరగతిలో 500 పైగా సాధించారని 572 మార్కులు అత్యధికంగా సాధించారని ఇంటింటా ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించడం అయినది గ్రామాల్లో స్పందన బాగా వచ్చిందని తమ పిల్లలను ఈ విద్యా సంవత్సరం మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని తల్లిదండ్రులు చెప్పడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

# ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ కబ్జాదారులకు నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలి

ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరక్కుండా నిలుపుదల చేయాలి

కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్ నందు ఫిర్యాదు

ఫోరమ్, ఫర్, ఆర్టిఐ,జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, కార్తికేయ..

అధికారులు చర్యలకు ఉపక్రమించుకుంటే హైకోర్టును ఆశ్రయించి

మండమాస్, పిటిషన్ దాఖలు చేస్తా




పెద్దకడబూరు మే 26 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మండల కేంద్రమైన పెద్దకడబూరు, గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 262/ ఏ3,, 3.38. సెంట్స్ ) ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ కబ్జాదారులకు రెవెన్యూ నోటీసులు జారీ చేసి స్థలములు ఖాళీ చేయించాలని ఈ స్థలం నందు జరుగు అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న కార్తికేయ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్ నందు ఈ విషయంపై జిల్లా కలెక్టర్, కుఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం రెవెన్యూ పరిధి నందు, సర్వేనెంబర్ 262 /ఏ3 లో 3.38 ఏ. సెంట్స్ ప్రభుత్వ స్మశాన ఓపెన్ సైట్ భూమిగా రికార్డులో నమోదయి ఉందని, ఈ భూమి గ్రామ ప్రజలు ఉపయోగించుకునే అత్యంత ప్రభుత్వ ప్రజా ప్రయోజన భూమి కానీ,ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు ఫేక్ పట్టాలు పొంది చట్ట విరుద్ధంగా,కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిపై ఈ విధమైన అక్రమ కబ్జాలు జరగడం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం 1905 మరియు సంబంధిత రెవెన్యూ నిబంధనలకు వ్యతిరేకం, ఈ విషయంపై పలుమార్లు పి.జి.ఆర్.. ఎస్. నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని చర్యలు ఏమి తీసుకొనలేదని ఆయన పేర్కొన్నారు.మరొకసారి 9.3.2026, తేదీన పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది, గ్రీవెన్స్ నెంబర్ 202603 092781 ఫిర్యాదు మేరకు గ్రామ సర్వేర్ ,సర్వే నిర్వహించి హద్దులు గుర్తించి ఇందులో 33 మందిని ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ దారులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. అయితే ఈ కబ్జాదారులకు రెవెన్యూ నోటీసులు ఇచ్చి వారి దగ్గర ఉన్న ఫేక్ పట్టాలు రద్దు పరచి కబ్జాదారులను స్థలం నుండి ఖాళీ చేయించాల్సిందిగా ఆయన కలెక్టర్ కు,విన్నవించుకున్నాడు.అంతేకాకుండా సదరి ప్రభుత్వ స్థలములో ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండా పిపిఎం నెంబర్ 430 కలిగిన వ్యక్తి శాశ్వత నిర్మాణాలను వేగంగా చేపడుతున్నారు. ఈ ప్రభుత్వ భూమి కోట్ల రూపాయలు విలువ చేస్తుంది భవిష్యత్తులో ప్రజా అవసరాలకు లేదా ప్రభుత్వ కార్యాలయాల, నిర్మాణాలకు ఎంతో ఉపయోగపడుతుంది ఇలాంటి విలువైన భూమి అక్రమార్కుల చేతుల్లోకి వెళితే ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఈ విషయమే తక్షణమే స్పందించి సంబంధిత రెవెన్యూ అధికారులను తహశీల్దార్/ఆర్డీఓ ఆదేశించి సదరి స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాను అలాగే అక్రమ కబ్జాదారులకు తక్షణమే రెవెన్యూ నోటీసులు జారీ చేసి సదరు ప్రభుత్వ స్థలాన్ని పూర్తిగా ఖాళీ చేయించి ప్రభుత్వ స్వాధీనంలోనికి తీసుకోవాలని విన్నవిస్తున్నాను. వారం రోజుల్లో అధికారులు చర్యలు చేపట్టకపోతే హైకోర్టును ఆశ్రయించి మండమాస్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ఆయన హెచ్చరించాడు.

# చోడవరం 10వ వార్డులో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రం







మురుగునీటి మధ్య విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాద భయంతో వణికుతున్న ప్రజలు

అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ మే 26 యువతరం న్యూస్: చోడవరం పట్టణంలోని 10వ వార్డు బానయ్య కోనేరు వీధిలో పారిశుద్ధ్య సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. వీధిలోని మంచినీటి కొళాయి సమీపంలో మురుగునీరు నిల్వ ఉండిపోవడంతో చెత్త చెదారం పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ప్రజలు తాగునీటి కోసం ఉపయోగించే ప్రదేశం చుట్టూ మురికి నీరు నిల్వ ఉండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, వీధిలో డ్రైనేజీ సక్రమంగా లేకపోవడం వల్ల మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక నిల్వ ఉండిపోతోందని తెలిపారు. నిల్వ నీటితో దోమలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు వ్యాపించే అవకాశముందని భయపడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతానికి అతి సమీపంలోనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు. వర్షాలు పడే సమయంలో లేదా విద్యుత్ లీకేజీ సంభవించిన పక్షంలో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ భద్రతా చర్యలు కూడా సరిగా లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు జీవిస్తున్నారు. పలుమార్లు సంబంధిత పంచాయతీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. అత్యవసరంగా చెత్త చెదారాన్ని తొలగించి, నిల్వ ఉన్న మురుగునీటిని బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థను శాశ్వతంగా సరిచేసి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు ట్రాన్స్ఫార్మర్ వద్ద భద్రతా చర్యలు అమలు చేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విశాఖలో జూలై 9, 10 తేదీల్లో వరల్డ్ ఫుడ్ ఇండియా ప్రాంతీయ సమ్మిట్

ఏర్పాట్లపై జేసీ విద్యాధరి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో శేఖర్ బాబు ప్రాథమిక సమీక్ష

హాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు

దక్షిణాది రాష్ట్రాల మంత్రులు, అధికారులు

భాగస్వామ్యం కానున్న అండమాన్ నికోబర్, పాండిచ్చేరి సహా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక



ఉత్తరాంధ్ర ప్రతినిధి మే 26యువతరం న్యూస్ : విశాఖపట్నం మరొక ప్రాంతీయ సమ్మిట్ కు సిద్ధం కాబోతుంది. జూలై 9, 10 తేదీల్లో ప్రతిష్టాత్మకమైన వరల్డ్ ఫుడ్ ఇండియా పేరుతో దక్షిణాది రాష్ట్రాలతో కూడిన ప్రాంతీయ సమ్మిట్ జరగనుంది. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ఈ సదస్సులో ఆహార ప్రాసెసింగ్, ఫుడ్ టెక్నాలజీ, ఎగుమతులు, పెట్టుబడుల రంగాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తుండగా, ఫిక్కీ(ఎఫ్ ఐ సి సి ఐ) నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. అండమాన్ నికోబర్, పాండిచ్చేరి సహా, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు భాగస్వామ్యం కానున్నాయి. ఈ సమ్మిట్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడుల ఆకర్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శన, పరిశ్రమల మధ్య భాగస్వామ్యాలు, ఎగుమతుల అవకాశాల విస్తరణకు వేదిక కల్పించనున్నారు. రాష్ట్రంలోని ఆహార ప్రాసెసింగ్ రంగ అభివృద్ధి, రైతులకు విలువ ఆధారిత అవకాశాల సృష్టి, స్టార్టప్లకు ప్రోత్సాహం కల్పించడం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలకు చెందిన వ్యాపార సంస్థలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రదర్శనలు ఏర్పాటు చేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, పెట్టుబడిదారులు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొని ఆహార రంగ భవిష్యత్ దిశపై చర్చించనున్నారు. విశాఖలో రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సంబంధిత శాఖకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దక్షిణాది రాష్ట్రాలకు చెందిన మంత్రులతో కలిసి ప్రారంభిస్తారని ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు తెలిపారు.

**విశాఖలో జేసీ ఆధ్వర్యంలో ప్రాథమిక సమీక్ష**

కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి సమీక్ష జరిగింది. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో జి. శేఖర్ బాబు, జీఎం హనుమానాయక్, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సురేందర్ సింగ్ తో పాటు, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఫిక్కీ ప్రతినిధులు, వివిధ నోడల్ ఏజెన్సీల అధికారులు తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. జిల్లా యంత్రాంగం, కేంద్ర, రాష్ట్ర ప్రతినిధుల సమన్వయంపై, ఇతర అంశాలపై మాట్లాడుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమైన వరల్డ్ ఫుడ్ ఇండియా కార్యక్రమాన్ని అందరూ సమష్టి కృషితో విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# అట్టడుగున ఉన్న బెస్తలను చట్ట సభ సభలోకి ప్రవేశం కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ బెస్తలు ఎంపీ,ఎమ్మెల్యేలు స్థానాలు కల్పించాలి

కూటమి సర్కారుదే బాధ్యత.

టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి బెస్తల వినతి

సానుకూలంగా స్పందించిన నారా లోకేష్

13 లక్షల మంది బెస్తల్లో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ లేరు.





(డోన్ ప్రతినిధి మే 26 యువతరం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గంగపుత్రులు,బెస్త కులస్తులకు ఏపీ అసెంబ్లీ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభల్లో అలాగే రాజ్యసభలోనూ ప్రవేశం కోసం టీడీపీ పార్టీ కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతూ తెలుగుదేశం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమం,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ టిడిపి నంద్యాల జిల్లా బీసీ సెల్,అధ్యక్షులు, ఏపీ బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...గణతంత్ర రాజ్యం వచ్చినా బెస్తలకు చట్టసభల ప్రవేశం లేదు భారతదేశానికి గణతంత్రం వచ్చినా తమ కులానికి నాటి నుంచి నేటి వరకు చట్టసభల్లోకి ప్రవేశం రాలేదని ఈ మేరకు సాంప్రదాయ మత్స్యకారులైన బెస్త సామాజిక వర్గానికి చట్టసభల్లో తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వందలాదిగా ఉన్న బీసీ కులాల్లోకి బెస్తలు బీసీ ఏ సీరియల్ నెంబర్ 1లో ఉన్నారని,బెస్త గంగపుత్రులు దాదాపు 13 లక్షల జనాభా కలిగి ఉన్నారని , అయినప్పటికీ బెస్త వర్గానికి రాష్ట్ర సామాజిక-రాజకీయ వ్యవస్థలో చాలా ముఖ్యమైనదిగా ఉన్నా,అత్యంత వెనుకబాటులో ఉందని గుర్తు చేశారు.ఏ పార్టీ కూడా ఎంపీ ఎమ్మెల్యేను చేయలేదు.ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా తమ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,లోక్సభ రాజ్యసభ వంటి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించలేదనే విషయాన్ని తెలియజేశారు.రాష్ట్రంలో జరిగిన ఇటీవలే ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బెస్త సామాజిక వర్గానికి సమగ్రంగా మద్దతు ఇచ్చింది.అని అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు, టీడీపీ కూటమి సర్కారుపై బెస్తలకు విశ్వాసం. ఉంది సీఎం చంద్రబాబు నాయకత్వం పై విశ్వాసంతో రాష్ట్ర వ్యాప్తంగా బెస్తలు టీడీపీ జనసేన కూటమికి బలమైన అండగా నిలిచారు.ఈ నేపథ్యంలో మా సామాజిక వర్గానికి చముచిత న్యాయం మరియు రాజకీయ ప్రాతినిధ్యం కోరుకోవడం సహజమైనదేనని.ఈ బాధ్యతను కూటమి ప్రభుత్వం నెరవేర్చాల్సిందేనని అన్నారు.త్వరలో జరగనున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీకి సాంప్రదాయక మత్స్యకారులైన బెస్తలను ఎంచుకోవాలని కోరారు. రాజ్యసభ స్థానాలకు సైతం బెస్త సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిస్తూ ఒక్క అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటివరకు చట్టసభల్లో అడుగు పెట్టని తమ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మీరు సామాజిక న్యాయానికి,బీసీ సాధికారతకు మన ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలి మీ నాయకత్వంలో బెస్త సామాజిక వర్గానికి తగిన గౌరవం, రాజకీయ అవకాశం లభిస్తుందని మా సామాజిక వర్గానికి అంతా ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు.త్వరలోనే రాజకీయంగా అట్టడుగున ఉన్న బెస్తలను చట్టసభల్లోకి ప్రవేశం ఇప్పిస్తారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

# మహానాడును విజయవంతం చేద్దాం

జిల్లా తెదేపా సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు



వెల్దుర్తి మే 26 యువతరం న్యూస్: నేడు బుధవారం 27వ తారీఖున 9వ క్లస్టర్ అయిన మండల కేంద్రమైన వెల్దుర్తి లోని కొత్త బస్టాండ్ సమీపంలో గల తెదేపా కార్యాలయంలో మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ తెలిపారు. కాబట్టి మండలంలోని ప్రతి ఒక్క తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.


# తెదేపా కార్యకర్త మృతి

కుటుంబాన్ని పరామర్శించిన తెదేపా మండల అధ్యక్షుడు బలరాం గౌడ్



వెల్దుర్తి మే 26 యువతరం న్యూస్: వెల్దుర్తి మండల పరిధిలోని పిక్కిలివాని పల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్త తిమ్మయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెదేపా మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్ గ్రామానికి చేరుకుని తిమ్మయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తిమ్మయ్య తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నిబద్ధత గల కార్యకర్త అని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తిమ్మయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# పెద్ద పేగులో ఉండే వ్యర్థాలను సులభంగా ఇలా బయటకు పంపండి.. ఈ ఆహారాలను రోజూ తీసుకోండి..



మనం తినే ఆహారాలు లేదా తాగే ద్రవాలు ఏవైనా సరే ముందుగా జీర్ణాశయంలో జీర్ణం అవుతాయి. అనంతరం అక్కడి నుంచి ఆహారం చిన్న పేగులకు చేరుతుంది. చిన్న పేగుల్లో ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకుంటుంది. అక్కడ పోషకాలు పోగా మిగిలిన ఆహారం మలంగా మారుతుంది. అనంతరం అక్కడి నుంచి ఆ మలం పెద్ద పేగు ద్వారా బయటకు వస్తుంది. ఇలా జీర్ణ వ్యవస్థ పనిచేస్తుంది. అయితే ఆహార వ్యర్థాలను బయటకు పంపే పెద్ద పేగు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. అందులో ఎలాంటి వ్యర్థాలు పేరుకుపోకూడదు. అలా పేరుకుపోతే మనకు అనేక వ్యాధులు వస్తాయి. పెద్ద పేగులో వ్యర్థాలు పేరుకుపోతే శరీరం విష తుల్యంగా మారుతుంది. దీంతో అనేక రోగాల బారిన పడాల్సి వస్తుంది. కనుక పెద్ద పేగును ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను పలు ఆహారాలు మనకు ఎంతో దోహదం చేస్తాయి. వాటిని రోజూ తీసుకుంటే పెద్ద పేగును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### ఫైబర్..

పెద్ద పేగు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉండాలంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఫైబర్ వల్ల మలం గట్టిగా మారకుండా ఉంటుంది. దీంతో అది పెద్ద పేగు నుంచి సులభంగా బయటకు వస్తుంది. కనుక పెద్ద పేగు ఆరోగ్యం కోసం ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ మనకు తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు ఓట్స్, పప్పు దినుసులు, శనగలు, బార్లీ వంటి ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తీసుకోవాలి. బ్రౌన్ రైస్, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలను తింటున్నా కూడా ఫైబర్‌ను పొందవచ్చు. అలాగే ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకుంటుంటే పెద్ద పేగుకు ఎంతో మేలు జరుగుతుంది. పెరుగు, మజ్జిగ, పులియ బెట్టిన ఆహారాలు, పాలు ఈ జాబితాకు చెందుతాయి. కనుక వీటిని తీసుకుంటుంటే పెద్ద పేగు ఆరోగ్యంగా ఉంటుంది.

### నీళ్లు..

ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు లేకుండా చేస్తుంది. ముఖ్యంగా పెద్ద పేగులో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీని వల్ల పెద్ద పేగు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పెద్ద పేగు శుభ్రంగా ఉండాలంటే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. నీళ్లను తగినంతగా తాగకపోతే పెద్ద పేగులో వ్యర్థాలు అలాగే ఉండి అవి పేరుకుపోతాయి. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. కనుక నీళ్లను తగినంత మోతాదులో తాగాల్సి ఉంటుంది. పుచ్చకాయలు, తర్బూజాలు, కీరదోస, స్ట్రాబెర్రీలు వంటి పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వీటి వల్ల పెద్ద పేగు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది.

### సూప్‌లు..

తరచూ వివిధ రకాల సూప్‌లను ఆహారంలో భాగం చేసుకున్నా మేలు జరుగుతుంది. సూప్‌లను సేవిస్తుంటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా పెద్ద పేగు శుభ్రంగా మారుతుంది. ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ రెండు పూటలా భోజనానికి ముందు ఒక టీస్పూన్ అల్లం రసం సేవించాలి. ఇది కూడా జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పొట్ట, పేగుల్లో ఉండే వాపులను తగ్గిస్తుంది. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. భోజనం చేసిన తరువాత సోంపు గింజలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఇవి ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తాయి. వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పెద్ద పేగు శుభ్రమయ్యేలా చేస్తుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే పెద్ద పేగును శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

# 200 ఆహారోత్పత్తులపై టారిఫ్ ఉపసంహరణ

**ప్రజాగ్రహంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం**

**భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనకరం**



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లపై యూటర్న్ తీసుకున్నారు. కిరాణా సరుకుల ధరలు పెరిగిపోతుండటంతో ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతున్న నేపథ్యంలో ట్రంప్ వెనుకంజ వేశారు. కాఫీ, టీ, మసాలా దినుసులు, బీఫ్, అరటిపండ్లు, నారింజ రసం సహా 200కుపైగా ఆహారోత్పత్తులపై టారిఫ్‌లను ఉపసంహరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీ, న్యూయార్క్ సిటీల్లో జరిగిన స్థానిక ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలవడంతో ట్రంప్ రూటు మార్చారు. ఆయన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకర్లతో మాట్లాడుతూ, దిగువ, మధ్య స్థాయి ఆదాయాలు గల వారికి వచ్చే సంవత్సరం నుంచి 2,000 డాలర్లు చెల్లిస్తామన్నారు. టారిఫ్‌ల నుంచి వచ్చే ఆదాయంతోనే ఈ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. టారిఫ్‌ల వల్ల ప్రజలకు డివిడెండ్ ఇవ్వడానికి అవకాశం వచ్చిందని, అదే సమయంలో అప్పులను కూడా తగ్గిస్తామని చెప్పారు. ట్రంప్ నిర్ణయాన్ని భారతీయ ఎగుమతిదారులు స్వాగతిస్తున్నారు.

# మోదీ మౌనం వెనుక మర్మమేమిటి?



'ఇకమీదట భారత్‌లో ఉగ్రదాడి జరిగితే దానిని యుద్ధంగానే పరిగణిస్తాం' అని ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించారు. ఉగ్రదాడి జరిగిన మరుక్షణమే పాక్‌పై భారత్ యుద్ధభేరి మోగిస్తుందని కూడా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ భవిష్యత్తులోనూ కొనసాగుతుందని కూడా దేశ ప్రజలకు అభయమిచ్చారు. కానీ, ఆరు నెలలు కూడా గడవకముందే దేశంలో మరో ఉగ్రదాడి జరిగింది. అది కూడా దేశ రాజధాని ఢిల్లీలో, కేంద్ర ప్రభుత్వ పరిపాలనా సౌధాలకు కూతవేటు దూరంలో, పంద్రాగస్టు సందర్భంగా ప్రధాని మోదీ సందేశమిచ్చే ఎర్రకోటకు అతి సమీపంలో%% ఈ దాడి జరగడం బీజేపీ సర్కార్ వైఫల్యానికి నిదర్శనం. కాంగ్రెస్ పాలనలో మన దేశంలో ఉగ్రదాడులు ఎక్కువగా జరిగేవి. ముంబై 26/11 ఉగ్రదాడిని చూసి ప్రపంచమే కలవరపడింది. మన హైదరాబాద్‌లోనూ గోకుల్‌చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లలో బాంబు పేలుళ్లు సంభవించాయి. హస్తం పాలనలో వేళ్లూనుకుపోయిన అవినీతి, శాంతిభద్రతల సమస్యను 2014 ఎన్నికల ప్రచారాంశంగా వాడుకున్న మోదీ.. తాము అధికారంలోకి వస్తే ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేస్తామని హామీ ఇచ్చారు. కానీ, మోదీ సర్కార్ కొలువయ్యాక దేశంలో ఉగ్రదాడులు ఇంకా ఎక్కువయ్యాయి. 2014 నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 68 ఉగ్రదాడులు జరగడం పరిస్థితికి అద్దం పడుతున్నది. ఈ పదకొండేండ్లలో గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్, పుల్వామా, పాంపోర్, ఉరి, రియాసీ, పహల్గాం, తాజాగా ఎర్రకోట వద్ద భారీ ఉగ్రదాడులు జరిగాయి. ఈ దాడుల్లో సుమారు 360 మంది సైనికు లు, 230 మంది పౌరులు మృతిచెందడం బాధాకరం.


కాంగ్రెస్ హయాంలో సామాన్య ప్రజలు ఎక్కువగా చనిపోగా, బీజేపీ పాలనలో మాత్రం జవాన్లు అమరులవుతుండటం అనుమానాలకు తావిస్తున్నది. సైనికుల తరలింపు కోసం హెలికాప్టర్లను పంపించాలని తాను కోరినా కేంద్రం పట్టించుకోలేదని పుల్వామా దాడి సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సత్యపాల్ మాలిక్ ఆరోపించడం ఈ అనుమానాలను బలపరుస్తున్నది. జవాన్లపై దాడులు జరుగుతాయని తెలిసినా, ఉద్దేశపూర్వకంగానే వారిని బలిచేశారా? అన్న అనుమానాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. యూపీఏ పాలనలో దేశంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు నాటి పాలకపక్షం కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యేది. శాంతిభద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ విఫలమైందని సర్వత్రా విమర్శలు వచ్చేవి. కానీ, మోదీ పాలనలో పదుల సంఖ్యలో ఉగ్రదాడులు జరుగుతున్నా ఈ విధమైన విమర్శలు ఎక్కువగా కానరావడం లేదు. మోదీ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే దాడులు జరుగుతున్నాయనే ప్రచారం జరగకుండాబీ దేశభక్తి, జాతీయవాదం అంటూ బీజేపీ మేనేజ్ చేస్తూ రాజకీయ లబ్ధి పొందుతుండటం శోచనీయం. దేశంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఏదో ఒక ప్రాంతంలో ఉగ్రదాడి జరుగుతున్నదనే తీవ్ర ఆరోపణ కూడా ఉన్నది. 2016 జనవరిలో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై ఉగ్రవాదులు దాడికి తెగబడగా, 8 మంది జవాన్లు అమరులయ్యారు. ఆ తర్వాత ఏప్రిల్- మే నెలల్లో అసోం, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా 2016 సెప్టెంబర్ 18న పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ సర్జికల్ స్ట్రైక్ చేసింది. ఆ తర్వాత 2017 ఫిబ్రవరి- మార్చి నెలల్లో యూపీ, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. 2017 జూలైలో అమర్‌నాథ్ యాత్రికులపై ఉగ్రదాడి జరగగా, అదే ఏడాది నవంబర్- డిసెంబర్ నెలల్లో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఇక 2019 ఫిబ్రవరిలో జరిగిన పుల్వామా ఘాతుకం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఫిబ్రవరి 26న భారత సేనలు బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్ చేయగా, ఆ తర్వాత ఏప్రిల్- మే నెలల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం విదితమే. ఉగ్రదాడి జరగడం, దాని తర్వాత మూణ్నాలుగు నెలలకే ఎన్నికలు రావ డం, అత్యధిక చోట్ల బీజేపీ గెలుపొందడం మధ్య ఉన్న సంబంధం స్పష్టంగా తెలియనప్పటికీ, ఎన్నికల సమయంలో ఉగ్రదాడులు జరిగి, ప్రజా సమస్యలు పక్కదారి పట్టడంతో బీజేపీ లబ్ధి పొందుతున్నదనేది మాత్రం సుస్పష్టం.

పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. ఈ దారుణం పట్ల దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసినట్టు ప్రకటించింది. ఇరువైపులా ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది పాక్-భారత్ యుద్ధంగా మారింది. ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఇక పాక్‌ను తుడిచిపెట్టేస్తామని, పీవోకేను స్వాధీనం చేసుకుంటామని, దాయాదిని నామరూపాల్లేకుండా చేస్తామని బీజేపీ పాలకులు ప్రగల్భాలు పలికారు. కానీ, రెండు రోజులయ్యాక అటునుంచి వచ్చే డ్రోన్ల ను కూల్చుడు తప్ప, ఇటు నుంచి ఒక్క తూటా పేల్చకుండా ఆర్మీ చేతులను కట్టేశారు. ఆర్మీకే తెలియకుండా, అటువైపు నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాకుండానే, అమెరికా అధ్యక్షుడి ఒత్తిడికి లొంగిపోయి కాల్పుల విరమణకు బీజేపీ సర్కార్ అంగీకరించింది. పైగా దాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే, పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రపంచానికి నిరూపించి, దోషిగా నిలబెట్టడంలో మోదీ సర్కార్ విఫలమైంది. అంతేకాదు, ఉగ్రవాదంపై పోరును బీజేపీ పాలకులు అత్యుత్సాహంతో ఒక వర్గానికి వ్యతిరేక పోరుగా మార్చడంతో అంతర్జాతీయంగా భారత్ ఒంటరైపోయింది. ఈ కారణంగానే చైనా, తుర్కియే, అజర్‌బైజాన్ లాంటి దేశాలు పాక్‌కు ప్రత్యక్షంగా మద్దతు తెలపగా, అరబ్ దేశాలు పరోక్షంగా మద్దతిచ్చి, అమెరికా సహకారంతో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం వచ్చేలా చేశా యి. టారిఫ్‌ల పేరిట బెదిరించి ఇరుదేశాలను లొంగదీసుకున్నానని పదే పదే చెప్పిన ట్రంప్.. ప్రధాని మోదీని మరింత ఇరుకున పెట్టేశారు.

ఈ క్రమంలో తాజాగా ఢిల్లీలో ఉగ్రదాడి జరిగినా మోదీ సర్కార్ కిక్కురుమనడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు నాడు సీఎం గా ఉన్న మోదీ అప్పటి మన్మోహన్ సర్కార్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సరిహద్దుల్లో ఉన్న అనేక రాష్ట్రాలు కాంగ్రెస్ పాలనలోనే ఉన్నాయనిబీ త్రివిధ దళాలు కేంద్రం చేతుల్లోనే ఉన్నాయని, అయినా ఉగ్రవాదులు దేశంలోకి ఎలా చొరబడుతున్నారని, దాడులు ఎలా చేస్తున్నారని మోదీ నాడు ప్రశ్నించారు. మరి నేడు సరిహద్దుల్లోని రాష్ట్రాల్లో ఎవరి పాలన నడుస్తున్నది? త్రివిధ దళాలు ఇప్పుడు మోదీ చేతుల్లో లేవా? కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నది మోదీ సర్కార్ కాదా? అలాంటప్పుడు ఉగ్రవాదులు దేశంలోకి ఎలా చొరబడుతున్నారు? దేశ రాజధానిలో ఎలా దాడులు చేయగలుగుతున్నారు? ఇది మోదీ సర్కార్ వైఫల్యం కాదా? ఎర్రకోట వద్ద ఉగ్రదాడి జరిగాక రెండు రోజుల వరకు ఉగ్రదాడా, కాదా? అన్నది స్పష్టం చేసేందుకు కూడా మోదీ సర్కార్ సాహసించలేదు. 48 గంటలు గడిచాక జైషే మహమ్మద్ పని అంటూ చావుకబురు చల్లగా చెప్పింది. అయితే, మరోసారి దేశంలో ఉగ్రదాడి జరిగితే యుద్ధానికి ఆహ్వానంగానే పరిగణిస్తామని చెప్పిన మోదీ ఇప్పుడు కనీసం దానిపై నోరు విప్పడం లేదు. అంటే ఈ ఉగ్రదాడిలో పాక్ ప్రమేయం లేదని మోదీ చెప్తున్నారా? లేదా పాక్ ప్రమేయం ఉందని తెలిసినా, దాని వెనుక ఉన్న అమెరికా, చైనాలకు జడిసి నోరుమెదపడం లేదా? అసలు పాక్ ప్రమేయం లేకుండా భారత్‌లో ఉగ్రదాడి జరిగే ఆస్కారం ఉందా? ఇంకా కొనసాగుతుందని చెప్పిన ఆపరేషన్ సిందూర్ ఏమైంది? పాక్ కేంద్రంగా పనిచేసే జైషే మహమ్మద్ హస్తం ఉందని భద్రతా దళాలు ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వెనుక ఉన్న మర్మమేమిటన్నది తెలియాల్సి ఉన్నది.

# తొలి తెలంగాణ ఉద్యమ నేత


ఐదు దశాబ్దాల కిందట అనంతుల మదన్‌మోహన్ ఆధ్వర్యంలో జరిగిన తొలి దశ ఉద్యమం గురించి నేటి తరానికి తెలియకపోవచ్చు. తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1968-69లో ఆయన తొలి తెలంగాణ ఉద్యమాన్ని పరుగులు పెట్టించారనే విషయాన్ని నేటి యువత తెలుసుకోవాలి. మదన్ మోహన్ జయంతి సందర్భంగా ఆయన సేవలను తెలంగాణ గడ్డ స్మరించుకోవాలి. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాకకు చెందిన అనంతుల మదన్ మోహన్ 1932, నవంబర్ 16న జన్మించారు. మదన్ మోహన్ తండ్రి చక్రపాణి నిజాం హయాంలో కరీంనగర్ జిల్లాలో నాయబ్ తహశీల్దార్‌గా (డిప్యూటీ ఎమ్మార్వో) పనిచేశారు. కొండపాకలో ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన మదన్ మోహన్, వరంగల్‌లో మెట్రిక్యులేషన్, హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో డిగ్రీ, ఓయూలో ఎల్ఎల్‌బీ పూర్తిచేశారు. 1955-1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలయ్యేసరికి హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ సమకాలీన రాజకీయాలను అధ్యయనం చేస్తుండేవారు. అయితే, 1956 నవంబర్ 1న నాటి నెహ్రూ ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్‌ను ఆంధ్ర రాష్ట్రంలో కలిపింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచీ తెలంగాణకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు నాటి సీమాంధ్ర పాలకులు. తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురవడంతో తెలంగాణలో ఆందోళనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మేధావులు, యువకులు, సామాజిక కార్యకర్తల నేతృత్వంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రజాసమితి (టీపీఎస్) ఏర్పడింది. యువకుడు, విద్యావంతుడు, మేధావి, న్యాయవాది అయిన అనంతుల మదన్ మోహన్ టీపీఎస్‌కు వ్యవస్థాపక అధ్యక్షుడయ్యారు. ఏప్రిల్ 5న సికింద్రాబాద్‌లో రాష్ట్ర సమైక్యతను కోరుకుంటూనే తెలంగాణకు రక్షణ ఇవ్వాలని బహిరంగసభ నడిపిన కమ్యూనిస్టులకు, తెలంగాణవాదులకు (టీపీఎస్) మధ్య గొడవ జరిగింది. మదన్‌మోహన్‌తోపాటు నాటి విద్యార్థి జేఏసీ ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో తెలంగాణవాదుల అరెస్టుకు నిరసనగా ఏప్రిల్ 11న హైదరాబాద్‌లో సామూహిక సత్యాగ్రహం జరిగింది. మరోవైపు శాసనసభ్యుడిగా చెన్నారెడ్డి ఎన్నిక చెల్లదని, ఆయన ఆర్నెళ్ల పాటు పోటీ చేయకూడదని 1968 ఏప్రిల్ 26న హైకోర్టు తీర్పు ఇచ్చింది. అప్పటికే మదన్‌మోహన్ అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమం సమర్థంగా నడుస్తున్నది. కానీ, ఆ ఉద్యమానికి చెన్నారెడ్డి నాయకత్వం వహించాలన్న ఒక వర్గం కుట్రల ఫలితంగా మదన్ మోహన్ టీపీఎస్ పగ్గాలను వదులుకున్నారు. 1969లో టీపీఎస్ నేతృత్వంలో ఉద్యమం ఉధృతం కాగా, పోలీసుల కాల్పుల్లో 369 మంది విద్యార్థులు చనిపోయారు. దీంతో ఉద్యమానికి తాత్కాలిక విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఆ తర్వాత 1970లో జరిగిన ఉప ఎన్నికల్లో సిద్దిపేట నుంచి మదన్‌మోహన్ 20 వేల మెజారిటీతో, ఖైరతాబాద్ నుంచి



నాగం కృష్ణారావు 15 వేల మెజారిటీతో గెలిచారు. ప్రత్యేక రాష్ట్రం సాధించగలమనే నమ్మకాన్ని టీపీఎస్‌కు ఈ విజయం అందించింది. ఆ తర్వాత మదన్‌మోహన్ 1971 నుంచి 1985 వరకు వరుస గా సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, భవనం వెంకట్రామ్, టి.అం జయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిల హయాంలో మద న్ మోహన్ వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించా రు.

మదన్ మోహన్ ఉన్నత సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్‌లో జేఎన్‌టీయూ స్థాపితమైంది. ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న కాలంలోనే ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పీహెచ్‌సీలు) ఏర్పడ్డాయి. అంతేకాదు, దాదాపు 10 నుంచి 12 వేల మందికి ఆయన వివిధ శాఖల్లో కొలువులు ఇప్పించారు. సిద్దిపేటలో 220 కేవీ సబ్‌స్టేషన్, టీవీ రిలే స్టేష న్, నెహ్రూ యువ కేంద్రాలు, మిల్క్ చిల్లీ సెంటర్, ఇందిరా మహిళా డిగ్రీ కాలేజీలను ఆయన ఏర్పాటు చేశారని సిద్దిపేట ప్రాంతవాసులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటారు. కొండాపూర్ పీహెచ్‌సీకి తన తండ్రి స్మారకంగా రెండెకరాల భూమిని ఆయన విరాళంగా ఇచ్చా రు. 1990లో ఏపీ పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ గా, 1989లో పీసీసీ జనరల్ సెక్రెటరీగా, ఏఐసీసీ మెంబర్‌గా (శాశ్వత ఆహ్వానితుడిగా) సేవలందించా రు. 1994లో చివరిసారిగా ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 1998లో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జిగా పనిచేశారు. రాజకీయాల్లో ఉన్నత విలువలు పాటించిన మదన్‌మోహన్ 2004, నవంబర్ 1న హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఒక మహోజ్వల ఘట్టం. ఆ పోరాటంలో 369 మంది యువకులు, తొలి తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో క్రియాశీల నాయకుడైన మదన్ మోహన్ నిత్య స్మరణీయులు. నాడు ఉద్యమాన్ని నడిపించిన నేతలు, యువకులు, విద్యార్థులే ఆ తర్వాతి కాలంలో దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారు. ఆ పోరాటం భవిష్యత్తు కొనసాగింపునకు, స్వరాష్ట్ర కల సాకారమయ్యేందుకు భూమికగా నిలిచింది. అది విస్మృత చరిత్ర కాదు. ఆ చరిత్రను నేడు మనందరం మననం చేసుకోవాలి. (మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు చేతుల మీదుగా తొలి తెలంగాణ ఉద్యమ నేత మదన్ మోహన్ విగ్రహావిష్కరణ నేడు జరుగుతున్న సందర్భంగా..)

# చైనీస్ ఫాస్ట్ ఫుడ్‌ను ఎక్కువగా తింటున్నారా..? అయితే ఈ నిజం తెలిస్తే ఇకపై అలా చేయరు..!



ప్రస్తుతం నడుస్తున్నది అంతా ఫాస్ట్ యుగంగా మారింది. ప్రజలు అన్నింట్లోనూ వేగాన్ని కోరుకుంటున్నారు. తమ పనులు వేగంగా జరగాలని ఆశిస్తున్నారు. అందులో భాగంగానే ఆహారం విషయంలోనూ వారు ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్ ను తీసుకుంటున్నారు. సమయం ఉండడం లేదని లేదా వంట చేయలేదని చాలా మంది బయటకు వెళ్లి ఫాస్ట్ ఫుడ్స్‌ను లాగించేస్తున్నారు. ఫ్రైడ్ రైస్, మంచూరియా, నూడుల్స్ వంటి చైనీస్ ఫాస్ట్ ఫుడ్‌ను తినడం ఎక్కువైపోయింది. అయితే ఈ ఫుడ్స్‌ను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. శరీరానికి కలిగే హాని ఏమీ ఉండదు. కానీ చాలా మంది ఫాస్ట్ ఫుడ్స్‌ను తరచూ తింటున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా హాని చేస్తుందని, అనేక వ్యాధులను, అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్‌ను తరచూ తినే వారు జాగ్రత్తగా ఉండాలని వారు సూచిస్తున్నారు.

### తీవ్రంగా హాని చేసే అజినొమోటో..

ప్రస్తుతం మనకు బయట ఎక్కడ చూసినా ఫాస్ట్ ఫుడ్ చాలా ఎక్కువగా అందుబాటులో ఉంటోంది. రహదారుల పక్కన చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఎక్కువగా వెలుస్తున్నాయి. వాటిల్లో అనేక రకాల ఫాస్ట్ ఫుడ్స్ ను విక్రయిస్తున్నారు. ఆ ఫుడ్స్ అన్నీ ఎంతో రుచిగా ఉంటాయి. వాటిని వండేటప్పుడు వచ్చే వాసనకే చాలా మంది ఫిదా అవుతుంటారు. దీంతో వారు ఆ ఫుడ్స్‌ను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఫాస్ట్ ఫుడ్స్ వాసన చూస్తేనే కొందరికి నోట్లో నీళ్లూరతాయి. అయితే ఫాస్ట్ ఫుడ్స్ ను తరచూ తినడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. ఫాస్ట్ ఫుడ్ లో అజినొమోటో కలుపుతారు. అందువల్లే ఆ ఫుడ్స్‌కు అంతటి టేస్ట్ వస్తుంది. వాస్తవానికి దీన్ని ఆహారాల్లో వాడకూడదని ఎప్పుడో నిషేధం విధించారు. కానీ ఈ రూల్‌ను చాలా మంది పాటించడం లేదు. విచ్చల విడిగా అజినొమోటోను వాడుతున్నారు. ఇది మన ఆరోగ్యానికి తీవ్రంగా హాని చేస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### అధిక మొత్తంలో సోడియం..

అజినొమోటోనే మోనో సోడియం గ్లూటమేట్ అని లేదా ఎంఎస్‌జీ లేదా టేస్టింగ్ సాల్ట్ అని రకరకాల పేర్లతో పిలుస్తారు. దీన్ని వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే ఇది ప్రమాదకరమైన రసాయనం అని, దీన్ని తీసుకోవడం వల్ల అనేక వ్యాధులు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అజినొమోటోలో 12.3 శాతం వరకు సోడియం ఉంటుంది. 21.1 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం, 0.4 మిల్లీగ్రాముల మేర ఐరన్ ఉంటాయి. అయితే సోడియం అధికంగా ఉంటుంది కనుక అజినొమోటో ఆరోగ్యకరమైనది కాదు. ఇది మన శరీరంలో చేరినప్పుడు అనారోగ్య సమస్యలను కలగజేస్తుంది. మనకు వ్యాధులు వచ్చేలా చేస్తుంది.

### అనేక అనారోగ్య సమస్యలు..


అజినొమోటోను అధికంగా తీసుకుంటే శరీరంలో సోడియం ఎక్కువగా చేరుతుంది. ఇది కిడ్నీలపై భారం పెంచుతుంది. దీంతో కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాగే సోడియం వల్ల రక్త నాళాలపై ఒత్తిడి పడుతుంది. దీంతో బీపీ పెరుగుతుంది. హైబీపీకి ఇది దారి తీస్తుంది. గుండె పనితీరు మందగిస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఉంటాయి. అజినొమోటో వల్ల శరీరంలో సోడియం అధికమై చెమట అధికంగా ఉత్పత్తి అవుతుంది. దీంతో చెమట పట్టినప్పుడు శరీరం దుర్వాసన వస్తుంది. అలాగే అలసట, డీహైడ్రేషన్, కీళ్లు, కండరాల నొప్పులు, జీర్ణాశయంలో మంట, గ్యాస్, అసిడిటీ, బీపీ, తలనొప్పి, నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. ఇలా అజినొమోటో మనకు ఎంతో కీడు చేస్తుంది. కనుక అది ఉండే ఫాస్ట్ ఫుడ్స్‌ను అతిగా తినడం తగ్గించాలి. లేదంటే అనవసరంగా రోగాల బారిన పడాల్సి ఉంటుంది.

# ఇంకా ఎన్ని ప్రయోగాలు చేస్తారు మేడం కీర్తి...?



మహానటి సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా పాపులారిటీ సొంతం చేసుకున్న కీర్తి సురేష్ ఆ తర్వాత తెలుగులో ఆశించిన స్థాయిలో సక్సెస్‌లను సొంతం చేసుకోవడంలో విఫలం అయింది. అయితే మహానటి సినిమా కారణంగా ఇప్పటికీ కీర్తి సురేష్‌కి టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ స్టార్ ఇమేజ్ ఉంది. అందుకే ఈ అమ్మడు ఏ సినిమా చేసినా కూడా ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు, ఈసారి అయినా కీర్తి సురేష్ మంచి సినిమాతో వచ్చి ఉంటుందేమో అనుకుంటున్నారు. కానీ కీర్తి సురేష్ ఎప్పటికప్పుడు తన అభిమానుల, ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలం అవుతూనే వచ్చింది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేష్ బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టింది.తెలుగులో కీర్తి సురేష్ సినిమాలు చేయడం లేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఈ సమయంలో 'ఉప్పు కప్పురంబు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కీర్తి సురేష్ ఈ సినిమాలో మెయిన్ లీడ్‌లో కనిపించింది. ఈ సినిమాలో సుహాస్ ముఖ్య పాత్రలో కనిపించాడు. కీర్తి సురేష్ పల్లెటూరు అమ్మాయిగా, అమాయకపు ఊరు పెద్ద పాత్రలో నటించింది. తండ్రి మరణించడంతో ఊరు పెద్ద బాధ్యత ను కీర్తి సురేష్ తన భుజాలపై వేసుకోవాల్సి వస్తుంది. ఆ సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను ఫన్నీగా చూపించే కథతో ఉప్పు కప్పురంబు సినిమా రూపొందింది. ఈ మధ్య కాలంలో ఓటీటీలకు ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో ఈ సినిమాను ఓటీటీలో డైరెక్ట్ రిలీజ్ చేశారు.అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఉప్పు కప్పురంబు సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. కంటెంట్ పరంగా పర్వాలేదు, కానీ ఇది కీర్తి సురేష్ స్థాయి పాత్ర కాదు, ఆమె స్థాయికి తగ్గ సినిమా కాదు అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పాత్రతోనే గతంలో కీర్తి సురేష్ ఒక సినిమాను చేసింది. ఆ సినిమా సైతం తీవ్రంగా నిరాశ పరచింది. అయినా కూడా కీర్తి సురేష్ తన తప్పు తెలుసుకున్నట్లుగా లేదు. అందుకే మరోసారి అదే తప్పును చేసింది అని విశ్లేషకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేయాలని అనుకోవడం మంచి నిర్ణయం, కానీ తన స్టార్‌డంకు తగ్గ పాత్రను ఒప్పుకోవాల్సిన అవసరం ఉంది.కీర్తి సురేష్ ఇప్పటికే చాలా ప్రయోగాలు చేసింది, ఆ ప్రయోగాల్లో చాలా వరకు నిరాశను మిగిల్చాయి. ప్రయోగం కమర్షియల్‌గా సక్సెస్ కాకున్నా కనీసం నటిగా ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టే విధంగా ఉండాలి. కానీ ఉప్పు కప్పురంబులోని అపూర్వ పాత్ర ఏ మాత్రం ఆకట్టుకోలేదు, అందులో ఆమె పాత్ర గురించి ఆహా.. ఓహో అన్నట్లుగా లేదు. ఈ మధ్య కాలంలో చాలా చిన్న సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. అయితే చిన్న సినిమాలను, కంటెంట్ ఓరియంటెడ్ సినిమాలను చిన్న నటీనటులతో చేస్తేనే బాగుంటుంది, కీర్తి సురేష్ సినిమా అనగానే అంచనాలు పెరుగుతాయి. ఆ అంచనాలను ఉప్పు కప్పురంబు మేకర్స్ అందుకోవడంలో విఫలం అయ్యారు. కీర్తి సురేష్ ఇప్పటికి అయినా ప్రయోగాలను ప్రయోగాత్మకంగా చేయడం మానేస్తే ఉత్తమం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# కింగ్ డమ్.. రిలీజ్ డేట్ కోసం హై వోల్టేజ్ ట్రీట్!




టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం "కింగ్ డమ్". గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ పై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. విజయ్ గత సినిమాల ట్రాక్, గౌతమ్ టేకింగ్ మీద నమ్మకంతో ఈ సినిమా పట్ల మంచి బజ్ క్రియేట్ అయింది. అయితే విడుదల తేదీ విషయంలో ఇప్పటివరకు స్పష్టత లేకపోవడంతో కాస్త నిరాశ చెందుతున్నారు అభిమానులు.ఇక లేటెస్ట్ గా, "కింగ్ డమ్" రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం మేకర్స్ మాస్ ట్రీట్ ప్లాన్ చేసినట్టు సమాచారం. ఇది యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రూపంలో రానుంది. ఈ టీజర్‌నే విడుదల తేదీ ప్రకటించేందుకు వేదికగా ఉపయోగించబోతున్నారని తెలుస్తోంది. ఈ టీజర్ కోసం ప్రత్యేకంగా గ్రాండ్ లెవెల్‌లో ఎడిటింగ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ డిజైన్ జరుగుతోందని చిత్రబృందం వర్గాల నుండి సమాచారం.దీని ద్వారా రిలీజ్ డేట్‌తో పాటు సినిమాపై మళ్లీ హైప్ క్రియేట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారట. ఇప్పటికే "కింగ్ డమ్" టీజర్‌కు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ రూపంలో వచ్చిన రెస్పాన్స్ బాగుండటంతో, మేకర్స్ ఈ సారి మరింత హైప్ ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. టీజర్‌లో ఉన్న యాక్షన్ బ్లాస్ట్, విజయ్ లుక్, అనిరుధ్ మ్యూజిక్.. సాలిడ్ ఇంపాక్ట్ ఇచ్చేలా ఉంటుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈసారి విడుదల తేదీపై ఎలాంటి గందరగోళం ఉండకుండా స్పష్టంగా తెలియజేయనున్నారని ట్రేడ్ టాక్.ప్రస్తుతం సినిమా పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అనిరుధ్ రవిచందర్ ప్రస్తుతం "కూలీ" సినిమాతో బిజీగా ఉన్నా, "కింగ్ డమ్" కోసం ప్రత్యేకంగా టైమ్ కేటాయిస్తున్నట్టు తెలుస్తోంది. టీజర్‌కు సెట్ చేసే బీజీఎమ్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. మేకర్స్ నుంచి వచ్చే అప్డేట్ ద్వారా ఈ సినిమా జూలై 31న విడుదలయ్యే ఛాన్సెస్ పక్కాగా ఉన్నాయని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది.ఇదిలా ఉంటే, విజయ్ ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనున్నాడు. ఈ కథలో శ్రీలంక శరణార్థుల నేపథ్యంలో కొన్ని సంచలన అంశాల్ని చూపించబోతున్నారని సమాచారం. గౌతమ్ తిన్ననూరి తన స్టైల్ లో సీరియస్ డ్రామా, యాక్షన్ మిక్స్ చేస్తూ సరికొత్త ప్రెజెంటేషన్ ఇవ్వబోతున్నాడు. ఇందులో భాగ్యశ్రీ బొర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. మొత్తానికి, "కింగ్ డమ్" మళ్లీ ట్రాక్‌లోకి వస్తోంది. టీజర్‌తో కలిసి రిలీజ్ డేట్ వచ్చే అవకాశం ఉండటంతో ఫ్యాన్స్ ఉత్సాహంగా ఉన్నారు. ఎట్టకేలకు గందరగోళానికి చెక్ పెట్టే టైమ్ వచ్చిందని అందరూ భావిస్తున్నారు. మరి ఈ యాక్షన్ టీజర్ ఎంత వరకు హైప్ పెంచుతుందో చూడాలి.

# స్కూల్ నుంచి పారిపోయి దొరికిపోయా!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ తన చదువుకునే రోజుల్లో ఫేస్ చేసిన ఓ సాహసాన్ని రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమ్మమ్మపై ఉండే ప్రేమ కాజోల్ ను ఓ సారి ఇరికించేసిందని ఆమె తెలిపారు. కాజోల్ కు తన అమ్మమ్మ అంటే ఎంతో ఇష్టమట. తాను బోర్డింగ్ స్కూల్ లో చదువుకునేటప్పుడు ఓ సారి తన అమ్మమ్మకు హెల్త్ బాలేదని తెలిసిందట.దీంతో వెంటనే ఎలాగైనా అమ్మమ్మను చూడాలనుకున్నారట కాజోల్. కానీ తన తల్లికి ఫోన్ చేస్తే ఎగ్జామ్స్ ఉన్నాయని ఇంటికి రావొద్దని చెప్పారట. డిసెంబర్ లో సెలవులిస్తారులే అప్పుడు ఇంటికి రావొచ్చన్నారని, కానీ తనకు అమ్మమ్మ ఆరోగ్యం గురించి తెలిశాక అక్కడ అస్సలు ఉండబుద్ధి కాలేదని, అప్పటికే తన ఫ్రెండ్ కూడా ఏదో బాధలో ఉండటంతో ఇద్దరం కలిసి స్కూల్ నుంచి పారిపోయి ముంబై వెళ్లాలని డిసైడైనట్టు చెప్పారు.అలా స్కూల్ నుంచి పారిపోయి బయటకు వచ్చిన తాను అదే టౌన్ లో ఉన్న తన మామయ్యను కలిసి అమ్మ ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పింది, బస్టాండ్ కు తీసుకెళ్లమని అడిగానని, తను చెప్పింది నమ్మి ఆయన బస్టాప్ కు తీసుకెళ్లగా అక్కడ ప్లాన్ మొత్తం బెడిసి కొట్టిందని, బస్టాండ్ కు వెళ్లేసరికి స్కూల్ లో వర్క్ చేసే నన్స్, తనను, తన ఫ్రెండ్ ను వెతుక్కుంటూ వచ్చి చెవులు మెలిపెట్టి మరీ మళ్లీ స్కూల్ కు తీసుకెళ్లారని కాజోల్ ఎవరికీ తెలియని విషయాన్ని బయటపెట్టారు.అయితే కాజోల్ చదువుకునే స్కూల్ పంచంగి లో ఉంటే, తన ఇల్లు ముంబైలో ఉంది. పంచంగి నుంచి ముంబై వెళ్లాలంటే ఎంతలేదన్నా ఐదు గంటల టైమ్ పడుతుందట. తన అమ్మమ్మకు బాలేదని తెలియడంతో ఎలాగైనా ఇంటికి వెళ్లిపోవాలనుకున్నానని, అప్పుడు తన వయసు 11 ఏళ్లేనని ఆమె పేర్కొన్నారు. కాగా కాజోల్ నటించిన తాజా సినిమా మా రీసెంట్ గానే రిలీజైంది.



# శ్రావంతి చొక్కారపు.. చిరిగిన జీన్సులో అందమైన వయ్యారం!

తాజాగా శ్రావంతి ట్రావెల్ లుక్‌తో మరోసారి అందరినీ ఆకట్టుకున్నారు. బుల్లితెర ప్రియులకు శ్రావంతి చొక్కారపు పేరు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన యాక్టింగ్‌తో, హోస్టింగ్ స్కిల్స్‌తో టీవీ ప్రేక్షకుల మనసులను దోచేసిన ఈ యాంకర్, సోషల్ మీడియాలోనూ తన అందంతో ఎప్పటికప్పుడు ట్రెండ్ అవుతుంటారు. తాజాగా శ్రావంతి ట్రావెల్ లుక్‌తో మరోసారి అందరినీ ఆకట్టుకున్నారు. కులాలా లంపూర్ రోడ్లలో పింక్ గార్ఫీల్డ్ ప్రింటెడ్ టాప్, బ్లూ డిస్ట్రెస్ జీన్స్ ధరించి నడుచుకుంటూ తీసుకున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. స్టైల్‌కు తగ్గట్టు హ్యాండ్‌బ్యాగ్, మోడ్రన్ షేడ్స్‌తో ఆమె లుక్ మరింత హైలైట్ అయ్యింది. ప్రత్యేకంగా చెప్పుకోవలసింది.. శ్రావంతి పెర్ఫెక్ట్ హేయర్‌స్టైల్, ఆమె స్మైల్. ఈ రెండు ఆమె లుక్‌ను మరింత ఫ్యాషన్ ఐకాన్‌గా నిలబెట్టాయి. ఇటీవల బిగ్ బాస్ షో ద్వారా మరింత ప్రజాదరణ పొందిన శ్రావంతి, ఇప్పుడు తన కెరీర్‌ను మరో లెవెల్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. టీవీ షోలు, ఈవెంట్ హోస్టింగ్‌తో పాటు సోషల్ మీడియా పేజ్‌లలో సూపర్ యాక్టివ్‌గా ఉంటున్నారు. తక్కువ కాలంలోనే ఈ మోడ్రన్ యాంకర్‌గా పేరు సంపాదించుకోవడం ఆమె స్టైల్‌కు, కాన్ఫిడెన్స్‌కు నిదర్శనం. ఆమె ఫోటోషూట్స్ ఎప్పుడూ కూడా వైరల్ అవుతుంటాయి. ప్రతి ఫోటోతో కొత్త ఆహ్లాదకరమైన ఫీల్‌ను క్రియేట్ చేయగల శ్రావంతి, ఈ సారి స్ట్రీట్ స్టైల్‌ను హైలైట్ చేస్తూ తన ట్రావెల్ లుక్‌తో ఫ్యాషన్ స్టేట్మెంట్ ఇచ్చారు. ఈ పిక్స్ చూసిన నెటిజన్లు శ్రావంతి స్టైల్‌ను మెచ్చుకుంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడు శ్రావంతి తన గ్లామర్ లుక్‌తో పాటు యాక్టింగ్ ప్రతిభతో మరింత అవకాశాలను దక్కించుకుంటున్నారు. ప్రస్తుతం ఆమె కొత్త టీవీ ప్రాజెక్టులతో బిజీగా ఉంటోంది, త్వరలోనే వెబ్ సిరీస్‌లోనూ కనిపించబోతున్నట్లు సమాచారం. శ్రావంతి ఇలా ప్రతిసారి తన కొత్త లుక్, హాట్ ప్రెజెన్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంటారు. ఈ పిక్స్ ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్‌ను మరింత పెంచుతాయనడంలో సందేహమే లేదు.

# రష్మిక అడగడం కాదు వాళ్లే పెంచేస్తారు..!



ఐతే రష్మిక్ సినిమాలో ఉంది అంటే ఆ పాత్రకు పూర్తిస్థాయి న్యాయం జరిగినట్టు. నేషనల్ క్రష్ రష్మిక కెరీర్ ఒక రేంజ్ ఫాం లో కొనసాగుతుంది. అదేంటో రష్మిక చేసిన సినిమాలన్నీ వరుస బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. బాలీవుడ్ లో యానిమల్ తో సెన్సేషనల్ హిట్ అందుకున్న అమ్మడు లేటెస్ట్ గా పుష్ప 2 తో మరోసారి అదరగొట్టేసింది. పుష్ప 2 సినిమాలో శ్రీవల్లి పాత్రలో రష్మిక సూపర్ అనిపించేసింది. పుష్ప 1 లో కన్నా ఈ పార్ట్ లో ఆమెకు కాస్త స్కోప్ ఎక్కువ దొరికేసింది. ఇక దొరికిందే ఛాన్స్ అన్నట్టుగా రష్మిక ఇంప్రెస్ చేసింది. ఐతే రష్మిక్ సినిమాలో ఉంది అంటే ఆ పాత్రకు పూర్తిస్థాయి న్యాయం జరిగినట్టు. పుష్ప 2 లో శ్రీవల్లి పాత్రతో అది మరోసారి ప్రూవ్ చేసింది అమ్మడు. యానిమల్ హిట్ తోనే రష్మిక కు భారీ ఆఫర్లు వస్తుండగా పుష్ప 2 ఎఫెక్ట్ తో మరిన్ని క్రేజీ ఛాన్స్ లు వచ్చేలా ఉన్నాయి. అంతేకాదు రష్మిక మరీ ఆలోచిస్తే ఆమె తీసుకుంటున్న రెమ్యునరేషన్ కి ఇంకా పెంచి ఇచ్చేలా చూస్తున్నారు. హిట్ కొట్టిన హీరో అయినా హీరోయిన్ అయినా రెమ్యునరేషన్ టాప్ లేపేస్తారని తెలిసిందే. యానిమల్ హిట్ అయిన టైంలోనే రష్మిక రెమ్యునరేషన్ గురించి ప్రత్యేక డిస్కషన్ జరగ్గా ఇప్పుడు అది నిజం చేసేలా ఉంది. కథ నచ్చితే రెమ్యునరేషన్ గురించి హీరోయిన్స్ పెద్దగా పట్టించుకోరు కానీ ఆమెకు మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను బట్టి నిర్మాతలే సినిమా సినిమాకు కథానాయికల రెమ్యునరేషన్ పెంచేస్తారు. అందులోనూ వరుస బ్లాక్ బస్టర్ హిట్ కొడుతున్న హీరోయిన్ అయితే మాత్రం అడిగిన దానికన్నా ఎక్కువే ఇస్తారు. పుష్ప 2 కోసం రష్మిక దాదాపు రెండు సినిమాలకు ఇవ్వాల్సిన డేట్ ఇచ్చిందట. ఆ విషయాన్ని నిర్మాత చెప్పి షాక్ ఇచ్చారు. సో ఆమెలా సినిమా కోసం కమిటెడ్ గా ఉన్న కథానాయికలకు రెమ్యునరేషన్ కాస్త ఎక్కువ ఇచ్చినా పర్లేదని చెప్పొచ్చు. పుష్ప 2 ప్రమోషన్స్ లో పాల్గొనడమే కాదు సోషల్ మీడియాలో పుష్ప 2 గురించి పెట్టే ప్రతి కామెంట్ కు రష్మిక ఓపికగా రెస్పాండ్ అవుతుంది. రష్మిక డెడికేషన్ తో ఆడియన్స్ ని ఆమె ఫ్యాన్స్ గా మార్చేసుకుంటుంది. ప్రస్తుతం రష్మిక కుబేర, గర్ల్ ఫ్రెండ్, సికిందర్ సినిమాల్లో నటిస్తుంది. కుబేర సినిమాలో కూడా ఆమెకు మంచి రోల్ దక్కిందని తెలుస్తుంది.

# ఫిష్ వెంకట్ ను ప్రభుత్వం తరపున ఆదుకుంటాం: తెలంగాణ మంత్రి



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తన యాక్టింగ్, కామెడీ, రౌడీయిజం తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఫిష్ వెంకట్.. ఇప్పుడు చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండడంతో అభిమానులు, సినీ ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.కొన్నేళ్లుగా రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ ద్వారా ఫిష్ వెంకట్ చికిత్స పొందుతున్నారు. ఇప్పుడు మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ఆర్ బీఎం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ అందుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్పై ఉన్నారు. దీంతో సినీ ఇండస్ట్రీలో నుంచి ఎవరైనా వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారుతాజాగా ఆయనను తెలంగాణ పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరామర్శించారు. తక్షణ వైద్య ఖర్చుల కోసం ఫిష్ వెంకట్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. పలువురు వైద్యులతో చర్చించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఫిష్ వెంకట్ పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా మారి మళ్లీ నటనా జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఫిష్ వెంకట్ అన్న పరిస్థితి కోసం వాట్సాప్ గ్రూపుల్లో చూసి బాధపడ్డానని చెప్పారు. ఏం జరిగిందో తెలుసుకుని పరామర్శించడానికి వచ్చానని అన్నారు. తెలంగాణ మారుమూల యాసను వెండితెరకు పరిచయం చేసిన వారిలో ఫిష్ వెంకట్ ఒకరని తెలిపారు. చాలా కింద స్థాయి నుంచి కళా నైపుణ్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఫిష్ వెంకట్ ఆరోగ్యం మెరుగుపడాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయనకు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబసభ్యులతో మాట్లాడినట్లు వెల్లడించారు. చికిత్స విషయంలో ఇంకా ఏమైనా అవసరం ఉంటే ఆదుకుంటామని చెప్పినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సహాయం చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విషయం తెలియజేస్తానని వెల్లడించారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.